నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 6, నవంబర్ 2023 | 16 పేజీలు






## తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- రాష్ట్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా అవినీతిపరులే
- ప్రజలు ఆలోచించి ఓటు వేయండి
- నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడరూరల్, ప్రభాతవార్త: తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోండపు సతీష్ ఆయన అనుచరులు సుమారు 1000మంది ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

2లో...



## రాజకీయ సిత్రాల్లో

### వలసదారుల రూటే

# సెప 'రేటు'

- జంపు జిలానీలతో లాభం ఎంత నష్టం ఎంత...?
- వారు ఇటు వీరు అటు అంతే
- రాజకీయ సినిమా పేరే మార్పు హీరోలు మళ్ళీ వారే

హుజుర్‌నగర్ నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రంలో రాజకీయ సిత్రాలు భలే..భలే రంజుగా ఉంటున్నాయి. రోజురోజుకు పెరుగు తున్న ఈసిత్రాలు ప్రజల్లో కార్యకర్తల్లో రాజకీయ విశ్లేషకుల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటినుంచి నేటి వరకు వలసదారుల లొల్లి కొనసాగుతూనే ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో ఈవలసల వెల్లువ ఉంటుంది కాని ఈసారి కాస్త ఎక్కువగా కనిపిస్తుంది. ఈవలస దారులు కొంతమంది రాజకీయ భవిష్యత్తుకు హామీలు తీసుకుని వెళ్తుండగా మరికొంతమంది తమ రూటే సెప రేటు గా చేసుకుని వలసదారి పడుతున్నట్లు ప్రచారాలు సాగుతున్నాయి. ప్రధానంగా అధికార పార్టీ, కాంగ్రెస్, బిజెపిల మధ్య ఈవలస దారుల పోటి ఎక్కువగా ఉంది. హుజుర్‌నగర్ ప్రభాతవార్త

వివరాలు 2 లో..

## ముగ్గురు సిపిఎం అభ్యర్థులు

# ఖరారు

- ఒంటరిగా పోటీకి సిద్ధం
- మొదటి జాబితా విడుదల చేసిన పార్టీ అదిష్టానం





ప్రభాతవార్త సూర్యాపేట, నల్లగొండ: కాంగ్రెస్‌తో సిపిఎం పొత్తు విఫలం అవ్వడంతో ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిపిఎం పార్టీ సిద్ధమైంది. మొదటి జాబితాలో రాష్ట్రవ్యాప్తంగా 14స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేస్తూ రాష్ట్ర సిపిఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులను ప్రకటించారు. మిర్యాలగూడ జూలకంటి రంగారెడ్డి, భువనగిరి కొండమడుగు నర్సింహా, నకిరేకల్ బొజ్జ చిన్నవెంకులును ఖరారు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుస్థానాల్లో పోటీ చేస్తామని సిపిఎం అగ్రనాయకత్వం ముందుకు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మూడుస్థానాల్లో పోటీచేసే అభ్యర్థులను మాత్రమే ప్రకటించారు.

2లో...




## పిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ స్కూల్


- ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు
- లైసెన్స్ లేని డ్రైవర్లు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- వివరణ కోరిన మీడియాపై యాజమాన్యం దురుసు ప్రవర్తన

చింతపల్లి ప్రభాతవార్త: ఫిట్నెస్ లేని బస్సులు, లైసెన్స్ లేని డ్రైవర్లు, సౌకర్యాలు లేని పాఠశాల నడుపుతూ పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని నాగార్జున గ్రామర్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ డిమాండ్ చేస్తున్నారు.

2లో...

- వారికే కలిసి వచ్చేనా పేట
- ఈ సారైన స్థానికునికి పట్టం కట్టేనా

## తుంగతుర్తి వాసుల చేతిలో పేట




సూర్యాపేట, ప్రభాతవార్త : సూర్యాపేట పేరు చెప్పగానే మొదటగా గుర్తోచ్చేది పోరాటాల గడ్డా అని, అలాంటి పోరాటాల గడ్డను గతంలో ఎంతోమంది నాయకులు ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచి రాజదాని స్థాయిలో పేరు ప్రఖ్యతలు తెచ్చుకున్నారు. అలాంటి గడ్డను గత మూడు పర్యాలకు ముందు ఎస్సీ రిజర్వేషన్ కావడంతో ప్రశాంతంగా ఉన్న పేట తరువాత జనరల్ రిజర్వేషన్ రావడంతో పేదలు ఎంతో మంది ప్రముఖులు, ప్రరిశ్రామిక వేతలు, భూసాములు, విద్యావంతులు, గెలుపొంది పేటను అభివృద్ధి పథంలో నడుపుతారనుకున్నారు.

02

# ముగ్గురు సిపిఎం అభ్యర్ధులు ఖరారు

మొదటి పేజీ తరువాయి

మిగిలిన మూడు స్థానాల్లో త్వరలో ప్రకటించవచ్చని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీతో జరిపిన చర్చలు కొలిక్కి రాకపోవడంతో ఒంటరి పోరుకు సిపిఎం సిద్ధమైంది. ఎన్నికల్లో తమ పార్టీ బలాన్ని నిరూపించుకునే దిశగా పార్టీ నాయకత్వం పావులు కదుపుతుంది. మిర్యాలగూడ నుండి జూలకంటి రంగారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో ప్రచారానికి సిద్ధమవుతున్నారు. 1994 నుంచి 1999వరకు, 2004 నుంచి 2014 వరకు ఆయన మిర్యాలగూడ ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు గెలుపొందారు. 1978లో సిపిఎం పార్టీలో చేరారు. ఆరు సంవత్సరాలు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా పది సంవత్సరాలు సిఐటియు జిల్లా అద్యక్షులుగా పనిచేసి యువత, కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేశారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. అంతేకాకుండా అఖిల భారత కిసాన్ సంఘ్ కార్యవర్గ సభ్యుడిగా, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా పనిచేస్తున్నారు. 1994 నుంచి ఇప్పటి వరకు జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆరుసార్లు పోటీచేసిన రంగారెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మరోసారి ఎన్నికల్లో పోటీచేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. భువనగిరి నియోజకవర్గం నుంచి కొండమడుగు నర్సింహాకు టిక్కెట్ ఖరారు చేశారు. నర్సింహా 1996 నుండి సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. చదువుకునే రోజుల్లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పాల్గొని బాధ్యతలు నిర్వర్తించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేశారు. ఎస్ఎఫ్ఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులుగా పనిచేశారు. 1996 నుంచి 2000 వరకు ప్రజా నాట్యమండలి డివిజన్ కార్యదర్శిగా పనిచేశారు. 2000నుంచి 2005 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2014 నుంచి 2016 వరకు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశాడు. 2016 నుండి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాద్రాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రాష్ట్ర సిపిఎం కమిటీ సభ్యుడిగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. 1992లో సిపిఎం పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న నర్సింహా పార్టీల్లో వివిధ పదవులను నిర్వహించి ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్వహించారు. పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన అదిష్టానం భువనగిరి ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు అవకాశం కల్పించింది. నకిరేకల్ నియోజకవర్గం నుండి బొజ్జ చిన్నవెంకులు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. 1987లో ఆయన సిపిఎం పార్టీ సభ్యుడిగా రాజకీయ ప్రస్తానం ప్రారంభించారు. ఆ తరువాత ఎస్ఎఫ్ఐ , రైతు సంఘంలో వివిధ హోదాలో పనిచేశారు. 2001 నుంచి 2006 వరకు ఇనుపాముల గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించారు. కేతేపల్లి మండల పార్టీ కార ్యదర్శిగా పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారు. 2013 నుంచి 2019 వరకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా పనిచేసి రైతుల సమస్యలను పరిష్కరించారు. ప్రస్తుతం చిన్నవెంకులు సిపిఎం పార్టీ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులుగా, వ ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో ఆయా నియోజకవర్గాల్లో సిపిఎం అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.

# తుంగతుర్తి వాసుల చేతిలో పేట

మొదటి పేజీ తరువాయి

దానికి బిన్నంగా అంతకు ముందుకు తుంగతుర్తి నియోజకవర్గం జనరల్ రిజర్వేషన్ కావడంతో అక్కడ గెలుపొందిన అబ్యర్థి, ఓడిన అభ్యర్తి కనులు పేటపై పడ్డాయి. ఆ అభ్యర్థులే సూర్యాపేట ప్రధాన పార్టీల నుండి పోటీ చేయడం జరిగింది. అంతకుముందు పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అబ్యర్థి గెలుపొంది ఉన్నారు. అదే తరుణంలో తుంగతుర్తి నుంచి వచ్చిన అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందడం జరిగింది. ఇది ఇలా ఉండగా అప్పుడే మొదలైన తెలంగాణ వార్ తెలంగాణ రావడంతో తెలంగాణ కొత్తగా తెచ్చుకున్న సంబరంలో తెలంగాణ పార్టీ అభ్యర్థి ఎవరని చూడకుండా తెలంగాణ పార్టీ గెలుపొందితే తెలంగాణ తెచ్చుకుంనందుకు అర్థం ఉంటుందని ఆ అభ్యర్థికి సూర్యాపేట నియోజకవర్గ ప్రదానికం పట్టం కట్టారు. మళ్లీ తరువాత కూడా అతనే గెలవడం, అతను తుంగతుర్తి వాసి అవ్వడం విశేషం. ఆయా ప్రధాన పార్టీలకు రథ సారదులుగా తుంగతుర్తి వాసులే ఉన్నారు. అంతేకాకుండా ఆయా పార్టీలకు సంబంధించిన ప్రముఖమైన, కీలకమైన అధ్యక్ష పథవులు కూడా తుంగతుర్తి వారికే కేటాయించడం పై సూర్యాపేట ప్రజానికం ముక్కుపై వేలేసుకున్నట్టు చూస్తుంది. మొత్తానికి మూడు పర్యాల నుంచి పేట తుంగతుర్తి వాసుల చేతిలోనే ఉందని చెప్పవచ్చు. సూర్యాపేట ప్రముఖ వెత్తలు తలపండిన రాజకీయ నాయకులు విద్యా వంతులు ధనబలం, జనబలం ఉన్న నాయకులు వారికే వత్తాసు పలుకుతుంటే మామూలు జనాలు, యువకులు, అంతా తెలిసిన ఏం చెయ్యలేని పరిస్థితిలో ఉన్నట్లుగా ఉన్నారు. కానీ వారంత ఒక తాటిపైకి వస్తే వారికి పరాజయం తప్పదు అన్నట్లు మరి కొంతమంది విశ్లేషకులు అనుకుంటున్నారు. ఈసారైన చూడాలి, పేట నియోజకవర్గ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో..

# తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా తొండపు సతీష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూ మాట్లాడారు. ఇటీవల కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కోదాడకు వచ్చి నాగార్జునసాగర్ డ్యాం ఇక్కడ కట్టాలి అక్కడ కట్టాలి అని నిస్ సిగ్గుగా మాట్లాడిండు అంటే నువ్వు కట్టిన డ్యామ్ కూలిపోతుంటే 60ఏళ్ల క్రితం కట్టిన సాగర్ డ్యాం నుండి కాపుగల్లుకు ఇంకా నీరు వస్తుందని అన్నారు. భారతదేశంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పరువు తీసింది అని లక్ష కోట్ల రూపాయల వ్యయంతో కట్టిన డ్యాం కూలిపోతుంటే నిర్లక్ష్యంగా మాట్లాడడం అవివేకం అన్నారు. డ్యామ్ కింద ఇసుక కదిలింది అందుకనే డ్యాం కదిలింది అని చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. నిర్మాణ విషయంలో ప్రపంచవ్యాప్తంగా భూకంపం వచ్చినా యుద్ధంలో బాంబులు వేసినా డ్యాములు కూలిపోకుండా నిలబడతాయని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నాగార్జుసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్, పోచంపాడు ఏ డ్యాం చూసిన 60ఏళ్లు దాటినాయి అవి చెక్కు చెదరకుండా ఎంత ఆయకట్టుకు నీరు ఇవ్వాలో అంత ఆయకట్టుకు నీళ్లు అందిస్తున్నాయని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోవడం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ క్రింద నలభై వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మేడిగడ్డ ప్రాజెక్టులను కట్టడం కోసం లక్షల కోట్లు రుపాయలు మన జీవితాలను తాకట్టు పెట్టి బ్యాంకుల నుండి అప్పు తీసుకుని వచ్చి మేడిగడ్డ ప్రాజెక్టు మిషన్ భగీరథ కాంట్రాక్టర్లకు ఇచ్చి వారు లాభం పొందారు. పార్లమెంట్లో టిఆర్ఎస్ నాయకులు నూటికి నూరు శాతం మిషన్ భగీరథ నీరు కోసం ప్రతి ఇంటికి ఏర్పాటు చేశారన్నారని తెలిపారు. చాలా గ్రామాలలో పట్టణాలలో ఆ పైపులను తీసుకుని వచ్చి ట్యాంకులకు అమర్చి వదిలేసారిని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అందరూ అధికారులు ములాకత్ అయ్యారని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కడ చూసినా అవినీతే ల్యాండ్, మైను, వైను, సాండ్ మాఫియా గంజాయి వ్యాపారాలతో కమిషన్లు నొక్కేస్తున్నారన్నారు. ఇటీవల గంజాయి వాడకం నియోజకవర్గంలో పెరిగిపోయిందని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కాపుగల్లు గ్రామ అభివృద్ధి కావలసిన నిధులు ఏర్పాటు చేస్తామన్నారు. తాము అధికారంలోకి రాగానే వాటిపై దృష్టి పెడతామని ఘాటూగా స్పందించారు. మిషన్ భగీరథ నీరు రావడంలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు బిల్లులు అధికంగా పెరిగాయి అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై సతీశ పార్టీలో తమ అనుచరులతో చేరినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వెనేపల్ల చందద్రావు, పద్మావతి రెడ్డి, మహబూబ్ జానీ, వెంకటరత్నం బాబు, ముత్తవరపు పాండురాంగారావు, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, పందిరి నాగిరెడ్డి, కే ఎల్ ఎన్ ప్రసాద్, వెంకటాచారి, పలు మండలాల జడ్పిటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## పిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ స్కూల్

ముదటి పేజీ తరువాయి

నాగార్జున గ్రామర్ స్కూల్ వ్యాన్లకు బధులు తూఫాన్ వాహనాలు పెట్టి, లైసెన్స్ కూడా లేని డ్రైవర్లతో పిల్లలను తరలిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం పేరెంట్స్ ప్రభాతవార్తను సంప్రదించారు. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రతినిధి స్కూల్ యాజమాన్యాన్ని వివరణ కోరగా స్కూల్‌లో అడుగుపెట్టే అర్హత కూడా మీడియాకు లేదని, మీరు ఏం రాసుకుంటారో ఏం చేసుకుంటారో చేసుకోండని, మేము మండల విద్యాశాఖ అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నామని, ఏ వాహనాల్లోనైనా విద్యార్థులను స్కూల్ తీసుకువస్తామని, పేరెంట్స్‌కి ఇష్టం లేకపోతే మా ఫీజు బకాయి మొత్తం చెల్లించి వేరే స్కూల్‌లో జాయిన్ చేసుకోమనండని దురుసుగా సమాధానం ఇవ్వడం గమనార్హం. ఈ సందర్భంగా పేరెంట్స్ మాట్లాడుతూ.. అకాడమిక్ ఇయర్ ముగిసి విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణంలో వేరే స్కూల్ ఎలా జాయిన్ చేయగలమని, అధిక ఫీసులు వసూలు చేస్తూ అసౌకర్యాలు నడుమ స్కూల్ నడుపుతూ పిల్లలకు రక్షణ లేకుండా చేస్తున్నారని, ఎన్నిసార్లు మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగడం లేదని, పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సదరు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోని పిల్లల భవిష్యత్‌ను కాపాడాలని వేడుకుంటున్నారు.




# వలసదారుల రూటే సెప 'రేటు'

మొదటి పేజీ తరువాయి

ఏదయితేనేమి వారు అటు. వీరు ఇటు సినిమా పేరే(రా జకీయపార్టీ) మార్పు హీరోలు( నాయకులు) మళ్లీ వారే ఈతంతు గత 20రోజులుగా ప్రతిరోజు పండుగే అన్న చందంగా ఈచేరికల ప్రక్రియ కొనసాగుతూనేఉంది.. ఈవలసదారుల్లో కొంతమంది ప్రముఖ నాయకులుండగా, మరికొందరు మండల స్థాయిని లీడ్ చేసే బలం ఉన్న నాయకులుండగా, గ్రామస్థాయిలో కాస్త అటు ఇటుగా ఉన్న చోటా...మోటా నాయకులతో సహ వలసల బాట పట్టి పార్టీ లు మారుతున్నారు.....నాయకులు పార్టీలు మారుతున్నప్పటికి వారి వెంట కార్యకర్తలు వచ్చే పరిస్థితి కనిపించకపోవటంతో మారిన నాయకులు మల్ల గుల్లాలు పడుతునా ్నరని ప్రచారం జోరుగా జరుగుతుంది. ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటి చేస్తున్న వారు వచ్చిన వలసదారులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినప్ప టికి వచ్చిన వారితో చేరిన పార్టీలో ఎంత లాభం వదిలిన పార్టీకి ఎంత నష్టం అనే విషయంపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి..... నియోజకవర్గంలో ఇప్పటికే భారీగా మార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి... కొంతమంది ముఖ్యనాయకులు ఆయా పార్టీల నాయకుల వైఖరితో పాటు స్థానిక నాయకుల మధ్య పొసగక విభేదాలు చోటుచేసుకున్న కారణంగా పార్టీ మారినట్లు బహిరంగ ప్రకటనలు చేస్తుండగా....మరికొంతమంది ఆయా పార్టీల్లో నాయకుని చుట్టు ఉన్న కోటరీతో ఇబ్బందులు తలెత్తి తట్టుకోలేక పార్టీ మారుతునా ్నమని పేర్కొనటం గమనార్హం...ఇది ఇలా ఉండగా అధికారం ఈసారి ఏ పార్టీకి దక్కుతుందోనన్న అనుమానంతో వాళ్లకున్న సమాచారంతో ముందు జాగ్రత్తగా వలసల బాట పడుతున్నారనే ప్రచారం జరుగు తుంది..స్థానికంగా ఉన్న పార్టీలలో వర్గపోరు, రాజకీయ ఆధిపత్యాలు కూడా వలసలకు, పార్టీ వీడేందుకు కారణాలవుతుండటంతో వీటి ప్రభావం తమ ఎన్నికలపై పడుతుండటంతో పోటిలో ఉన్న అభ్యర్థులకు తలనొప్పిగా మారిందనే చర్చ జరుగుతుంది. ఈ తతంగ మంతా అన్ని రాజకీయపార్టీలో జరుగుతుండటంతో ఆయా పార్టీల నాయకత్వం ఉన్న నాయకులను పార్టీ మారకుండ ఉండేందుకు గ ట్టి ప్రయత్నాలు చేస్తు ఇతర పార్టీ నుంచి తమ పార్టీవైపు తీసుకొచ్చేందుకు గాలం వేస్తున్నారు. మొత్తానికి అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న నియోజకవర్గ, మండల,గ్రామస్థాయి నాయకులు సొంతంగా ఆలోచించుకుని కొన్ని బలమైన కారణాలతో పార్టీలను మారుతుండగా, మరి కొంతమంది మండలస్థాయిలో, గ్రామాల స్థాయిలో కొంచెం పట్టున్ననాయకులుగా గుర్తింపు పొందిన వారిని మాత్రం గాలం వేసి పార్టీలలోకి తీసుకుంటున్నారు. ఇలా గాలం వేసిన వారికి భవిష్యత్తులో వారికి నచ్చిన బలమైన హామీలను ఇచ్చి తమ పార్టీలోకి మార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా రోజుకొక రాజకీయ సిత్రం హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో ఏదో ఒక గ్రామంలో ఏదో ఒక పార్టీలో కనిపిస్తుండటం విశేషం. పార్టీలు మారే నాయకుల వెంట ఎంతమంది జనం వస్తారో తెలియదు కాని నియోజకవర్గంలో ఈవలసల జోరు నిత్యకృత్యంగా మారింది. ఏరోజు ఏ నాయకుడు ఏ పార్టీలో ఉంటారో, ఏ పార్టీ నుంచి ఏ పా ర్టీకి మారుతారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా ఈ ఎన్నికల రాజకీయ సిత్రాలను ఆసక్తి గమనిస్తున్నారనటంలో సందే హం లేదు....!

# ఆరు గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం

త్రిపురారం, 5నవంబర్, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలోరి ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని జెడ్పీడిటిసి ధనావత్ భారతి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని మాటూరు గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకట్రాం నాయక్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృధినద జరిగిందని , బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలే తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఈ నెలాఖరులో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్‌నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు హుస్సేన్, హరిలాల్, కిషన్ నాయక్, ముద్దయ్య, శ్రీరామ్, పాండునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ ఇన్‌చార్జ్‌లు, సభ్యులు పటిష్టంగా పని చేయాలి

## ః ఎమ్మెల్యే, ఎన్నికల ఇన్‌చార్జ్‌లు

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 5ః**

బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అయా బూత్‌లో ఎన్నుకోబడిన బూత్ ఇన్‌చార్జ్‌లు, సభ్యులు పటిష్టంగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలుపు దోహదపడాలని ఎమ్మెల్యే నోముల భగత్, ఎన్నికల ఇన్‌చార్జ్‌లు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌లు అన్నారు. ఆదివారం హాలియా లక్ష్మినర్సింహాగార్డెన్స్‌లో అనుముల మండల, హాలియా మున్సిపాలిటీకి చెందిన బూత్ సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బూత్‌ల వారిగా మీకు ఇచ్చిన లక్ష్యం మేరకు ప్రతి ఓటరును కలిసి కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించి చైతన్య పరుస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్యయాదవ్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, అవుల పురుషోత్తం, యడవల్లి మహేందర్‌రెడ్డి, కేపీరామారావు, నల్లగొండ సుధాకర్, వడ్డే సతీష్‌రెడ్డి, సైదాచారి, ఎన్నమల్ల సత్యం, దోరేపల్లి వెంకటేశ్వర్లు, గడ్డం రమణ, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలో పలువురు చేరికః** అనుముల మండలంలోని కొత్తపల్లి, పులిమామిడి, కొసలమర్రి, హాలియాకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచ్‌లు మాలే వెంకటరెడ్డి, రాములు, బూరుగు వెంకటేశ్వర్లు, నకిరేకంటి ఎల్లేష్, పగడాల నరేందర్, చెరుకుపల్లి శేఖర్, మేరే శివ, రమేష్, పరమేష్, శంకర్, గార్లపాటి అనిల్, బూడిద కోటేష్, అంగోతు రంగా, అంగోతు రాము, రమావత్ హనుమ, శ్రీను, షకీరా, అంగోతు కుమార్, జోతం మధు తదితరులు చేరగా కార్యక్రమంలో ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, బూడిద శేఖర్, గార్లపాటి ఎల్లయ్య, మేదరి కోటేష్, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.



# నేడు చందంపేట మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ ఎన్నికల ప్రచారం

**చందంపేట,5నవంబర్,ప్రభాతవార్త:**

శాసన సభ సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు (సోమవారం) దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలంలోని పలు గ్రామాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.మండలంలోని తెల్దేవరపల్లి, మోత్యాతండా, పాత తెల్దేవరపల్లి, బొల్లారం పట్టి,ఎలమలమంద, పాత కంబాలపల్లి, కంబాలపల్లి, పోగిళ్ల, గువ్వలగుట్ట తదితర గ్రామాలలో రవీంద్రకుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల సర్వయ్య పేర్కొన్నారు. మండలంలోని బిఆర్ఎస్ ప్రజా ప్రతి నిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్

## ...బిఆర్ఎస్ పార్టీలో చేరిన 100కుటుంబాలు

**చందంపేట,5నవంబర్,ప్రభాతవార్త:**



చందంపేట మండలంలోని గాగిళ్లపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వీరంతా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్‌రెడ్డిల సమక్షంలో ఆదివారంబిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి గులాబి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ గంగిడి కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో టిఆర్ఎస్,కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం బీఎస్పీనే

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని

**కట్టంగూర్,నవంబర్ 5, ప్రభాతవార్త**

నకిరేకల్ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్‌పార్టీకి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం బీఎస్పీ పార్టీయేనని నకిరేకల్ నియోజకవర్గ బిఎస్పి అభ్యర్థిని మేడి ప్రియదర్శిని స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం కట్టంగూరు మండలంలో వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ దేశంలో మహిళలకి రిజర్వేషన్ల కోసం పోరాటం చేసిన ఘనత బిఎస్పీపార్టీకే దక్కిందన్నారు.బిజెపి మత తత్వ పార్టీ అని, ఆపార్టీతో అంట కాగే పార్టీ టీఆర్ఎస్ అన్నారు.అన్నివర్గాల శ్రేయస్సును కోరుకునే లౌకిక పార్టీ బీఎస్పీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులను నడుపుతూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుకుంటుందని ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని విమర్శించారు. తెలంగాణలో యువతకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్సీ ని మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రక్షాళన చేస్తానని మంత్రి కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వాలు



తెలంగాణలో చేస్తున్న ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకు చేరవేయాలని ప్రియదర్శిని పిలుపునిచ్చారు.దేశంలో బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను బిఎస్పీ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా మేడి ప్రదర్శిని పేర్కొన్నారు.కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే ఖచ్చితంగా నకిరేకల్ నియోజకవర్గంలో బిఎస్పి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు ముత్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అదర్శ ఉపాధ్యాయులు రామానుజాచార్యులు

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 5ః**



ఎందరో పేద , అట్టడుగు వర్గాల విద్యార్థులకు సొంత డబ్బు వెచ్చించి ఉన్నత విద్య చదివేందుకు వారు ఉన్నత ఉద్యోగాలు సాధించేందుకు విలువైన సలహాలు, సూచనలు అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన అదర్శ ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత, హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు ముడింబై రామానాజాచార్యులు అని పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నెమలి వెంకటరెడ్డి, ఉపాధ్యాక్షులు మందా సైదులురావుగౌతమ్‌లు అన్నారు. ఆదివారం ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ హాలియా బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత ఉపాధ్యాయులు రామానుజాచార్యులు అని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షులు వాసుదేవుల పుల్లారెడ్డి, మేదరి దేవేందర్, ఐరుమాది పాపిరెడ్డి, మెక్కు పరుశురాంగౌడ్, కుంభంపాటి లక్ష్మణ్, వాసుదేవుల ఉపేందర్‌రెడ్డి, మాలే అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎబివిపి నూతన కమిటీల ఎన్నిక

**డిండి, నవంబర్ 5 ప్రభాతవార్త**

అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ డిండిశాఖ ఆధ్వర్యంలో నూతన నగర కమిటీ ఎన్నుకోవడం జరిగింది. శనివారం రోజున డిండి నగర కళాశాలలో ఉన్న కళాశాలల నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈమేరకు శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత,సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఏర్పడి, నేటికి 75 సంవత్సరాలకాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశభక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థిసంస్థగా నిలిచిందన్నారు. అనంతరం నూతన కమిటీ డిండి గ్రామ కార్యదర్శిగా గొర్రె కార్తీక్, నగర జాయింట్ సెక్రెటరీగా వినోద్,అక్షిత్,సోమనాథ్, వైస్ ప్రెసిడెంట్ హరిలాల్, కుమార్, అక్షయ్,ఎస్ఎఫ్‌డి కన్వీనర్ ఐ.రాహుల్,సోషల్ మీడియా కన్వీనర్ నిరంజన్,నగర కార్య వర్గ సభ్యులు శ్రీకాంత్, మోసిన్, రాకేష్, రాజేష్, సన్నీబాబు, చరణ్, నితిన్, నవీన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు యలమల గోపీచంద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




IN THE COURT OF THE HON'BLE
II ADDL.SENIOR CIVIL JUDGE
MEDCHAL-MALKAJGIRI DISTRICT:
AT : MALKAJGIRI
I.A.No. 637 of 2023
IN
O.S.No. 343 of 2022
(OldO.S.No. 1566of 2015)

Between:
**Smt. Barani Saritha** ...Petitioner/Plaintiff
And
1. Sri. Palleboyina Raghuram Raj ...1st Respondent/Defendant
2. Smt. S. Laxmi Andal ...2nd Respondent/ Proposed Defendant No.2

To,
**R2/Pro.D2) Smt. S. Laxmi Andal,** W/o. Sri. S.V. Chalapaty Sastry, Aged about 62 years, Occ: Business, R/o.H.No.3-2-287, 1st Floor, Swami Vivekananda Street, R.P. Road, Secunderabad,
Presently R/o. H.No.3-45/1, Kotamarthi Village, Mothkur Mandal Nalgonda District -508277.
...Proposed Defendant No.2

**NOTICE**

Please take notice that the above named petitioner/plaintiff has filed the above saidI.A.No.637 of 2023 in O.S.No.343 of 2022 (Old O.S. No.1566 of 2015) against youand other respondent/ defendant to implead you as the defendant No.2 in the main suit vide O.S.No.343 of 2022, before the Hon'ble II Addl.Senior Civil Judge, Medchal-Malkajgiri District, at Malkajgiri. The above said petition is posted **on 23-11-2023 at 10-30 A.M,** for your appearance either in person or through an advocate. If you fail to appear before the above said Hon'ble Court on that day, the said petition will be decided on merits in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)

**Sd/- M/s. M. PRABHAKAR RAO & T.M. SHANTI KUMAR**
**Advocates,**
Gandhinagar, Hyderabad
**Ph.No.9848022569**
**Counsel for the Petitioner/Plaintiff**



BEFORE THE HON'BLE DEPUTY
REGISTRAR OF OF CHITS/ARBITRATOR
HYDERABAD (SOUTH)
ABR.CF.No. 85 OF 2023

Between:-
**M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Santhosh Nagar Branch, represented by its Foreman/Branch Manager.
.....DISPUTANT
And
**Mr.K.Ravi & Others**
......Opponents

1. Mr.Katkam Ravi, S/o. K.Ramulu, DOB: 10/04/1973, Occ: Prop, M/s Sri Rama Bombay Sarees & Matching Readymade Centre, 12-126, Main Road, Aler (V & M), Yadadri Bhongir Dist-508101. R/o H.No.12-118, Railway Station Road., Aler (V & M), Yadadri Bhongir Dist-508101 Mob. No.9948129261.
2. Mr.Chedideepu Gopi, S/o Late CH.Eshwaraiah, DOB:20/07/1972, Occ Managing Partner, M/s Kakatiya Brothers, (Cloth Merchant). Beside Bavana Bank, Pragathinagar, Ramanthapur, Hyderabad-500013. R/o H.No3-18-154/A, Pragathi Nagar, Ramanthapur, Hyderabad-500013. Mob. No.9959892998 Previous Shop No.3-9-12, Near Nehru Nagar, Ramanthapur, Hyderabad-500013.
3. Mrs.Chedideepu Suvarna, W/o CH.Sathaiah, DOB: 10/10/1968, Occ Managing Partner M/S Kakatiya Brothers, (Cloth Merchant)), Beside Bavana Bank Ramanthapur, Hyderabad-500013. R/o H.No.3-18-154/A, Pragathi Nagar, Ramanthapur, Hyderabad-500013, R/o H.No.3-18-154/a, Pragathi Nagar, Ramanthapur, Hyderabad-500013. Mob:No:9959892998. Previous Shop Add: 3-9-12, Near Nehru Nagar, Ramanthapur, Hyderabad-500013.
4. Mr.Chedideepu Chandra Shekar, S/o Chedideepu Satyanarayana, DOB 28/08/1988, Occ Partner M/s Kakatiya Brothers, (Cloth Merchant). Beside Bavana Bank, Pragathi Nagar, Ramanthapur. Hyderabad-500013. Mob.No: 9704754490. R/o H.No.3-18-154/A, Pragathi Nagar, Ramanthapur. Hyderabad-500013. Mob. No.9704754490. Previous Occ: Proprietor, M/s Srinivasa Silks & Matching Centre # 3-9-7/3/1, Near Nehru Nagar, Ramanthapur, Hyderabad-13.
5. Mrs.Chedideepu Pooja Devi, W/o CH Chandra Shekar, DOB 20/03/1993, Occ: Property Holder, H.No.3-18-154/A, Pragathi Nagar, Ramanthapur, Hyd-500013 Property Add:1-61/1/938, Siddique Nagar, Gachibowli, Hyd-32. Mob:9704754490.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.4,98,333/- (Rupees Four Lakhs Ninety Eight Thousand Three Hundred and Thirty Three only) same is posted to 22/11/2023 for your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

**// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
**FOREMAN/SR. BRANCH MANAGER FOR DISPUTANT COMPANY.**

# ప్రజల కోసం పనిచేసిన కేసీఆర్ నాయకత్వాన్ని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాలా
- వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకునే నాయకులు కావాలా
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి ప్రభాతవార్త:

పచ్చని నియోజకవర్గంలో చిచ్చుపట్టాలని చూస్తున్న వ్యక్తులకు సరైన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని కోదాడ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం అనంతగిరి మండలం లోని కొత్తగూడెం, గొండ్రియాల, లక్కవరం గ్రామాలలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోదాడ ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు. కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను, ఎప్పుడూ ప్రజల సంక్షేమ, అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను అని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో మ్యానిఫెస్టో విడుదలలో, ప్రచారంలో ఎట్లైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బీఆర్ఎస్ పార్టీ ముందుం టుంది అని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాకన అయింది అని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు, రైతుబంధు, ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు. అదే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి, హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్యారెంటీ అని ఆయన అన్నారు. వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం లేదు అని అన్నారు. ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి వదిలేసి కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు అని తెలిపారు. 25 రోజుల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ అని వారు తెలిపారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలతో ఉన్నాం అని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో ని వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్, గ్రామ సర్పంచులు లీలావతి బాబురావు, శిరీష కోటేశ్వర రావు, ఎంపీటీసీ మన్నెం కృష్ణవేణి హరీష్, సొసైటీ చైర్మన్ ఉషారాణి హను మంతరావు, సమన్వయ కమిటీ సభ్యులు వేనేపల్లి వెంకటయ్య, మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, హనుమాన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సాయిమందిర వార్షికోత్సవం

నడిగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త:



స్థానిక శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం నిర్వహించిన 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైయ్యారు. ఏకాహాం కార్యక్రమం చేపట్టారు. గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. ఈకార్యక్రమంలో సాయి సేవా సమితి ట్రస్టు సభ్యులు మండవ వెంకటేశ్వర్‌రావు, అనంతుల కృష్ణయ్య, మహేష్, సూర్య ప్రకాష్‌రావు, కృష్ణయ్య, శ్రీనివాస్, ఉపేందర్, సత్యనారాయణ, దయాకర్, రాము, సులోచన, విజయ, ఉషారాణి, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## అందమైన జీవితానికి ఆహారమే ప్రధానం

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

ఆహారమే ఔషధం వంటిల్లే వైద్యశాలగా మారినప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుంటుందని ప్రకృతి వనం ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కిట్స్ కళాశాల ఆవరణలో విజయీభవ, స్వర్ణ భారతి ట్రస్టుల ఆధ్వర్యంలో ఆహారం, ఆరోగ్యం అంశంపై ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. నేడు ప్రతి ఒక్కరి జీవితం హడావుడిగా మారిందని ఒత్తిడితో కూడిన జీవన విధానం ఎక్కువగా ఉంటుందన్నారు. ఆరోగ్యం బాగుండాలంటే ఆహార అలవాట్లపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్లు, ఉద్యోగుల కోసమే కాకుండా ప్రకృతిలో జరుగుతున్న మార్పుల పట్ల దృష్టి సారించాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉన్నదనే విషయాన్ని ప్రతి ఒకరు



గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, విజయీ భవ ట్రస్ట్ అధ్యక్షులు చారుగుండ్ల రాజశేఖర్, స్వరా భారతి ట్రస్ట్ కోశాధికారి ఇరుకుల్లా చెన్నకేశవరావు, సభ్యులు రవి, పైడిమర్రి రామారావు, నాయని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నడిగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన సిలుకూరు శ్రీనివాసచారి ఇటీవల మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ ్వర్యంలో ఆదివారం మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీనివాసచారి మృతి పట్ల సంతాపం తెలిపి కుటంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల నర్సిరెడ్డి, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఏపూరి సుధీర్, గుండు శ్రీనివాస్, గడ్డం మల్లేష్‌యాదవ్, బానాల నాగరాజు, పల్లపు శ్రీను, లింగరాజు, ఎలుగూరి నాగరాజు, విజయ రామరావు, మల్లికార్జున్, విజయ్, కాసాని శివకృష్ణ, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల పూజలు

:నడిగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త:

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం బొల్ల ం మల్లయ్యయాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ దేవాలయాల్లో, చర్చిల్లో, మసీదుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతిమదుబాబు మాట్లాడుతూ బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి, చంద్రయ్య, దేవబత్తిని వెంకటనర్సయ్య, సురేష్‌ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, ఉపేందర్, వీరస్వామి, నల్లమాద నారాయణరావు, నాగేశ్వర్‌రావు, లాల్ మహ్మద్, బడేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనకై యావత్ మాదిగ జాతి హైదరాబాదుకు ఈనెల 11న తరలిరండి

మునగాల ప్రభాతవార్త:



29 సంవత్సరాల మాదిగ, మాదిగ ఉప కులాల సుదీర్ఘ ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి మహాజననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 11న హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున మాదిగలను సన్నద్ధం చేసే క్రమంలో ఆదివారం మునగాల మండల కేంద్రం మాదిగవాడలో ప్రచారం చేసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంఎస్పి, ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగలు పాల్గొని, మాట్లాడుతూ.. హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభకు ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేసి వర్గీకరణపై స్పష్టమైన వైఖరిని తెలియజస్తారని, కాబట్టి మన గ్రామం, మండలం, నియోజకవర్గంలో ఉన్న మాదిగ యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పిఎస్, మునగాల మండల ఇంచార్జి లంజపల్లి శ్రీను మాదిగ, ఎంఎస్పి, ఎమ్మార్పిఎస్ గ్రామ, మండల నాయకులు జిల్లా జాను, కేవీఆర్, రమేష్, సత్యం, సుధాకర్, మహేష్, గోపి, నరేందర్, నవీన్, లచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభకు తరలండి

నడిగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త:

ఎసీ ్స వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న హైద్రాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదివారం మండలంలోని రత్నావరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను, పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజు, ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా.కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సభకు పెద్దఎత్తున మాదిగ ఉద్యోగులు, విద్యార్థులు, యువత, మహిళలు తరలి రావాలన్నారు. ఈ కార ్యక్రమంలో నాయకులు సైదులు, నర్సింహా, నాగేశ్వర్‌రావు, వీరగోవింద్, బాబు, పరమయ్య, రామారావు, ఉపేందర్, బాలకృష్ణ, లక్ష్మణ్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయికి ఎంపికైన గురుకుల బాలికలు

నడిగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త:



నారాయణపేటలో జరిగిన జిల్లాస్థాయి నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్‌లో నడిగూడెం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభను చాటి డిఈఓ అశోక్, నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జ్ ఎల్.దేవరాజు, జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సును పెంపొందించడం అనే అంశంలో గురుకుల పాఠశాల జూనియర్ సైంటిస్టులు సమర్పించిన డాటా సబ్‌టీం, డయాబెటిక్ మరియు న్యూట్రిషన్ ఫుడ్ అనే అంశంలో చక్కటి ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైన్నట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ దనవిజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, టీచర్లను ఆమె అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభను కనబర్చి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలన్నారు. గైడ్ టీచర్ రజని, జూనియర్ సైంటిస్టులు జి.శ్రీలక్ష్మి, సిహెచ్. నమిత, మిత్య, ఉపాధ్యాయులు రేణుక, వెంకటేశ్వర్లు, సిహెచ్.రాజేశ్వరీని అభినందించారు. జిల్లా నుండి 67పాఠశాలల విద్యార్థులు హాజరుకాగా నాలుగు పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యారు. అందులో నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అన్నారు.

## కలకోవలో కాంగ్రెస్ ప్రచారం

మునగాల, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కలకోవలో కాంగ్రెస్ ప్రచారం ఆదివారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పనస విజయ్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిని గెలిపించాలని గడప గడప ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మరోమారు గుర్తుచేస్తూ ఈ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్, నాగేశ్వర రావు, రమేష్, అప్పారావు, శ్రీను, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డిల బహిష్కరణ

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 5 (ప్రభాతవార్త)

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు వ్యతిరేకంగా పాల్పడుతున్న నారాయణపురం మండల పరిషత్ అధ్యక్షురాలు గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి దంపతులను బిఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## చౌటుప్పల్ వాసి చెరుకు శివగౌడ్‌కు గోల్డెన్ నంది పురస్కారం

చౌటుప్పల్, నవంబర్ 5 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ పట్టణానికి చెందిన చెరుకు శివగౌడ్ ప్రజా సేవలో చేసిన సేవలను గుర్తించి తెలంగాణ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వేదికగా బిసి కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్‌రావు, హీరో కిరణ్‌ల చేతుల మీదుగా గోల్డెన్ నంది అవార్డును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా చెరుకు శివగౌడ్ మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యతలను పెంచిందని, రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సేవలో ముందుకు సాగుతానన్నరు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

చౌటుప్పల్, నవంబర్ 5 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపిలకు చెందిన సంగెం రవితేజ, నరేష్, లింగస్వామి, సురేష్, లింగస్వామి, నరేష్, దీప్‌చంద్, శివాజీ, సాయి, లోకేష్, మధు, చమట్ల చంటి, ఆనాద్, చింటు, శ్రావణ్‌లు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఉప సర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, మస్తాన్‌బాబుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బోయిని లింగస్వామి, సుంకరి సత్యనారాయణ, పృథ్వీ, రాంప్రసాద్, అనిల్, బల్వంత్, సాయి, వెంకటేశం, కృష్ణ తదితరులున్నారు.

## బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

మునగాల, (ప్రభాతవార్త) :

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడప రెండవ రోజు ప్రచారం ఆదివారం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్తూ చేతుల పట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని మరో మారు ఆశీర్వదించి అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించాలని కార్యకర్తలు, నాయకులు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, ఎల్.పీ.రామయ్య, చీకటి శ్రీను, వెంకటేశ్వర్లు, శివాజీ, నాగయ్య, వల్లోజు వసంతకుమార్, నర్సింహారావు, వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహ్మను పరామర్శించి జడ్పీ చైర్మన్, నాయకులు

నార్కట్‌పల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త)

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని చిన్న నారాయణపురం గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మ సతీమణి కొత్త ఇంద్ర బాయి యొక్క దశదిన కార్యక్రమంకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి.అనంతరం నరసింహ్మను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, సర్పంచ్‌లు కర్నాటి ఉపేందర్, మాదగోని నర్సింహ్మ, నాయకులు రామకృష్ణ, గద్దపాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా అండగా ఉన్నవారికే గెలుపు - ఎస్ఆర్

నార్కట్‌పల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త)


జాతీయ , తెలంగాణ రాజకీయాల్లో ఎర్రజెండా అండదండలు ఉన్న పార్టీనే ప్రజలు ఆదరించి అధికార పీఠాన్ని ఇస్తారని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటి సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వై ఎస్ ఆర్ ముఖ్యమంత్రి ప్రస్తావన ఎర్రజెండా పార్టీలతో ఒప్పందంతోనే ప్రారంభమయిందని తాజాగా మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల్లో సైతం ఎర్రజెండ ఆసత్తా ఏమిటో ప్రజలు పార్టీలు చూశారని ఆయన గుర్తు చేశారు.ఎర్రజెండాను విస్మరిస్తే అధికారం కోల్పోవడం ఖాయమనే విషయాన్ని అర్థం చేసుకోకుండానే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎర్రజెండాల పార్టీలతో ఎటువంటి అవగాహనకు రాకుండానే పోటీలకు సిద్ధమవుతున్నాయని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి బరిలో నిలిచి తమ సత్తా ఎంటో చూపిస్తామని , నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే ఎర్ర జెండా పార్టీలు చట్టసభల్లో ఉంటే ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి సమాంతరంగా సాగుతుందని అన్నారు.సిపిఎం నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జ చిన్న వెంకులు ను ప్రజలు ఆదరించాలని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్, మాజి కార్యదర్శి గాలి నర్సింహ్మ, చింతపల్లి బయ్యన్న, నన్నే సాహబ్, కృష్ణారెడ్డి, దండు రవి, జాల యాదమ్మ, సంఘ భిక్షం, కల్లూరి కంట్ల మహేశ్వరం, కొప్పు శ్రవణ్ కుమార్, అశోక్ పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వామి


నార్కట్‌పల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త)

నకిరేకల్ నియోజకవర్గ యువజనకాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన బోడిగె స్వామిని నియమిస్తూ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం ఆయనకు నియామక పత్రాలను అందజేసి పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ పూర్తి కృషి చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే లాగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను నిర్వహించడానికి పూర్తి కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీ గెలిచేందుకు కృషి చేస్తానని, తనను యూత్‌కాంగ్రెస్ నకిరేకల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు ఆయన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, రాజగోపాల్ రెడ్డికి, మాజి ఎమ్మెల్యే వేముల వీరేశంకు , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు వద్దె భూపాల్ రెడ్డి, మాజి ఎంపిపి పబ్బుతిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భరత్, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులకు ,ఎన్ఎస్‌యుఐ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు.



## డిండి మండల కాంగ్రెస్‌లో చేరికలు

డిండి, నవంబర్ 5, (ప్రభాతవార్త)



ఉమ్మడి తవక్లాపూర్ పరిధిలోని హజ్యతండ గ్రామ పంచాయతీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు ర్లవత్ మెకానిక్ లక్ష్మణ్, రాత్లవత్ లచ్చిరామ్, పుర్యనాయక్‌లు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నుంచి డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావుచీపాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

చౌటుప్పల్, నవంబర్ 5 (ప్రభాతవార్త)



ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకునేలా వాతావరణం ఏర్పాటు చేసుకోవాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ దేవేందర్ అన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో స్థానిక పోలీసులు, సిఐఎస్ఎఫ్ ఫోర్స్‌తో కలిసి పర్యటించారు. పోలీసు కవాతును నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ధనుంజయ్య, యాదగిరి, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## బిఆర్ఎస్ గెకలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త)



వచ్చే ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించిన బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నార్కట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన గ్రామ శాఖ అధ్యక్షుడు గంధమళ్ళ వెంకన్నతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో మాజి ఎంపిటిసి పనస వెంకటయ్య, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్చక పురోహితులకు ఘన సన్మానం

నార్కట్‌పల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త)



మాండ్ర శివారులో స్వర్ణగిరి క్షేత్రంలో ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు , శ్రీరామదాను సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించి ప్రతిష్టాపన చేసిన శ్రీ మహాలక్ష్మి దేవాలయ ప్రతిష్టాపన ఉత్సవాల కార్య క్రమాలలో భాగంగా ఆలయ ప్రతిష్టాచార్యులు కారంపూడి నరసింహ్మా చార్యులుతో కలిసి జువ్విగూడెం మాండ్ర గ్రామాల అర్చకులు, పురోహితులు సాగెశైలేందర్ శర్మ, ఉత్తరపల్లి నరసింహాచార్యులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పట్టాభిరామాలయం, మహాలక్ష్మి ఆలయాల స్థాపనకు పూనుకుని పూర్తి చేసినందుకు ఆలయ వ్యవస్థాపకుల కృషిని అభినందించారు.

# కెసిఆర్ నియంత పాలన, దోపిడి నుంచి విముక్తి పొందాలి

బిజెపి గెలిస్తే రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి

బిజెపి నల్లగొండ అభ్యర్థిగా మాదగాని శ్రీనివాస్‌గౌడ్

*నల్లగొండ అర్బన్, నవంబర్ 05,ప్రభాతవార్త:*

తెలంగాణ కెసిఆర్ నియంత పాలన నుంచి విముక్తి పొందాలని బిజెపినల్లగొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని హైద్రాబాద్‌రోడ్‌లో ఉన్న వీటికాలనీ హనుమాన్ దేవాలయంలో బిజెపి ~ాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 36వవార్డు వివేకానంద నగర్ కాలనీ, విటికాలనీ, యాటకన్నారెడి కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ అప్పుల ఊబీలో కూరుకు పోయిందని ప్రజలంతా ఆలోచించి కెసిఆర్ కుటుంబ పాలనలో బయటపడాలని తెలంగాణను వారి దోపిడి నుంచి కాపాడలని అన్నారు. కేవలం బిజెపి ప్రభుత్వంలోనే తెలంగాణలో కెసిఆర్ అవినీతి అక్రమాలను ఆపగలుగుతామన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని



తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్‌వస్తేనే ప్రజలు అన్నిరంగాల్లో బాగుపడుతారని అన్నారు. గతంలో టిడిపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈ ఎన్నికలలో కమలం పువ్వుకు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.వచ్చే ఎన్నికలో ఖచ్చితంగా నల్లగొండ గడ్డపై బిజెపి గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. బిజెపిరాష్ట్ర నాయకులు బండారు ప్రసాద్ మాట్లాడుతూ నల్లగొడ నియోజకవర్గంలో మాదగానిశ్రీనివాస్‌గౌడ్‌కు ఎంతో అనుబంధం ఉందని ఆయన పరిచయాలు కూడానల్లగొండలో బిజెపి గెలవడానికి అవసరం అవుతాయన్నారు. నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ 20ఏళ్ళుగా నల్లగొండకు ఎమ్మెల్యేగా వ్యవహరించిన కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి అభివృద్ధి చేసింది శూన్యమని నల్లగొండకు అవసరం లేదని వెంకట్‌రెడ్డిని ఓడించి బయటకు పంపిన సిగ్గు లేకుండా మళ్ళీ నియోజకవర్గానికి వచ్చారన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిగత ఐదేళ్ళుగా నల్లగొండ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అలాంటి నాయకుడిని ప్రజలు ఇంటికి పంపనున్నారన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లుబొజ్జ మల్లిక నాగరాజు, రావిరాల పూజిత, వెంకటేశ్వర్లు, దాసరి సాయి, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, ఆవులమధు, చర్లపల్లి గణేష్, వంగూరి రాఖీ, ఏరుకొండ హరి, యాట మధు, దీక్షిత్, మిర్యాల అంజిబాబు, కుమార్, మల్లికార్జున్, నవీన్, మధుకర్‌రెడ్డి, మేక శ్రీను, ఎడ్ల వెంకన్న, పులిపల్లి రవీందర్‌రెడ్డి, బాలాజీ, సురేష్, జీవన్, కిరణ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపిద్దాం అమరుల ఆకాంక్షలను సాధిద్దాం

నియంత పాలనకు చరమగీతం పాడుదాం....

తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్

*తిప్పర్తి, నవంబర్ 05, ప్రభాతవార్త:*

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపిద్దాం అంటూ తిప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలో చిన్నాయిగూడెంలో గ్రామస్తులతో కలిసి బొడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలు చేసిగ్రామంలో గడప గడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టో 6 పథకాలను ప్రతి ఒక్కరికి వివరించారు. గ్రామస్తులను ఉద్దేశించి బద్దం సుదీర్, తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్యలు మాట్లాడుతూ ప్రియ తమ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నియోజక వర్గంలో కార్మికులకు కర్షకులకు ఉద్యోగులను ఉపాధ్యాయులను పెద్దలను గౌరవిస్తూ పేదలకు ఆప్యాయతను పంచుతూ నిరుద్యోగులను సమస్యలపై గల మెత్తుతూ ఏ ఆపద వచ్చిన నేను ముందున్నాను అనే నాయకుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని అన్నారు. ఫ్లోరైడ్



సమస్యలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నల్లగొండ ఫ్లోరైడ్ పీడపై నిరసనను దేశవ్యాప్తంగా వినిపించిన ఘనత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని అన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ యువకుల బలిదానాలు చలించి మంత్రి పదవిని సైతం వదిలేసి ఆమరణ దీక్షకు దిగిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని అన్నారు. నేటి మాహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎస్ఎల్‌బిసి కాలువలతో పాటు డిస్ట్రిబ్యూలర్లు సబ్‌స్టేషన్‌లో నల్లగొండ పట్టణంలో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి అంతర్గత డ్రైనేజీతో ప్రతి మండలంలో గ్రామాలలో ప్రతి ఊరికి బిటి లింకు రోడ్లతో పాటు రహదారుల రూపకల్పన చేసిన వ్యక్తి కోమటి రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి మనందరం భారీ మెజార్టీ లక్ష్యంగా గెలిపించుకొని అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బత్తుల సోమరాజు, నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు చింతకుంట్ల నాగరాజు, తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు సతీష్‌గౌడ్, చింతకుంట్లరవి, సాగర్, బైరగోని కృష్ణగౌడ్, చింతకుంట్ల సతీష్, పాండు, సతీష్, వెంకన్న, పల్లె వెంకన్న, మధు, సతీష్, ఆడెపు సైదులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం

జడ్పీటిసి బలరామ్, పార్టీ అధ్యక్షులు ఏడుకొండలు

*కట్టంగూర్, నవంబర్ 5, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి సముచితస్థానం, సరైన గుర్తింపు తప్పకుండా ఉంటుందని జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రానికి చెందిన పలువురు యువకులు బిఆర్ఎస్‌లో చేరారు.ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి,పామన్‌గుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తుల నరేందర్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రమేష్, యూత్ నాయకులు చిక్కుల లింగస్వామి, పల్స సందీప్, కానుగు స్వామి,గోగు బాలసైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

*కట్టంగూర్, నవంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని పరడ గ్రామానికి చెందిన వివిధపార్టీల నుంచి ఉపసర్పంచి మాంద్ర బిక్షం ఆధ్వర్యంలో యూత్ నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేఆరు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాలను కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల గౌరవాధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బుడిగె సత్తయ్య, మాజీ ఎంపిటిసి మంగదుడ్ల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు జీడిపెల్లి ఉపేందర్‌రెడ్డిలు పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో సాగర్ల సాయి ,మాంద్ర మల్లేష్, దండంపల్లి శశి, మాంద్ర మహేష్,సాగర్ల ఉపేందర్, మాంద్ర సతీష్, బద్దం సాయి, నిమ్మనగోటి కిషోర్, బొబ్బిలి మలేష్, గుండబోయిన సాయి, గుండబోయిన కిరణ్,బద్దం విక్రమ్,మాంద్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# కాంగ్రెస్‌తోనే యువతకు పెద్దపీఠ

మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

*కట్టంగూర్,నవంబర్ 5, ప్రభాతవార్త*



యువతకు కా ంగ్రెస్‌పార్టీలోనే సముచిత స్థానం,గౌరవం లభిస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన పెద్ది శివకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 50మంది యువకులు మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాద గిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,జిల్లా యువజన కా ంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామిల సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం, గౌరవం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి మాద యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, జిల్లా యువజన కా ంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిపల్లి వీర స్వామి, మిట్టపల్లి శివశంకర్, గోశిక అంజన్‌కుమార్‌లు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో పెద్ది శివకాంత్‌తోపాటు కొంపల్లి వినోద్,మద్దెల రాము,కోనేటి సతీష్.పబ్బతి మహేష, బొడ్డుపల్లి నవీన్, బొడ్డుపల్లి సాయి, ముశం హరి కృప, యర్కల విక్రమ్, వేముల చామిన్‌సెల్వమ్,రాజు, కానుగు మనోజ్, క్రాంతి, భరత్,శివ,సాయి,మహేష్. గణేష్.చంద్రం,లింగస్వామి, చంటి, సైదులు, పొడిచేటి కిట్టు, బొమ్మగాని మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*డిండి, నవంబర్ 5, ప్రభాతవార్త*



డిండి గ్రామానికి చెందిన ముదిరాజ్ కార్యవర్గ సభ్యుడు పొలం కృష్ణయ్య మృతిచెందడంతో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ. 15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పోలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పొలం లక్ష్మణ్, సాయిబాబా,గుడి రాములు,తవిటి సైదులు, సంఘసభ్యులు నుకం వెంకటేష్, తవిటి మల్లయ్య నుకాం మల్లేష్, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్

*డిండి, నవంబర్ 5, ప్రభాతవార్త*

గుండ్లపల్లి మండలం వావిల్‌కోల్, బ్రాహ్మనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన నాయకులు కార్యకర్తలు దాదాపు 200 వందల కుటుంబాలు బిఆర్ ఎస్ పార్టీనీ వదిలి దేవరకొండ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్ అద్యక్షులు వెంకటేశ్వర రావు, అల్లంపల్లి నర్సింహా, రాఘవేందర్‌రావు, వేమిరెడ్డి వెంకట్‌రెడ్డి, రామ్‌కిరణ్, తుమ్‌శేఖర్‌రెడ్డి,ెఎర్వల చంద్రారెడ్డి, దామోదర్‌రావు, వంకేశ్వరం వెంకటయ్య,ముడావత్ లక్పతినాయక్, బద్దెల శ్రీను, గడ్డమీది సాయి కుమార్, చింతపల్లి నరేష్, జాజల రెనయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలాభివృద్ధి

*చిట్యాల రూరల్, నవంబర్ 05,ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలాభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రచార కార్యక్రమములో భాగంగా ఆదివారం చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఇంటింటిప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నవంబర్ 30నజరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీలక్ష్మిదేవమ్మ మారెమ్మ అమ్మవారి ఆలయంలో ప్రచార కరపత్రాలకు పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బింగిప్రవీణ్, షేక్అక్బర్‌లు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బ పద్మకుమారస్వామి, మాజీ ఎంపిటిసి సభ్యులు బండ గిరిజఅంజయ్య, బండ



కిష్టయ్య, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్,వార్డు సభ్యులు అంబాల ప్రవీణ్, నాయకులు దోర్నాల రామచంద్రం, చెరుకుస్వామి, బుస్సు మధుసూదన్, బండ లింగస్వామి, అన్నెబోయిన రమేష్, ఎండి జబ్బార్, నక్కొర్తి శ్రీనివాస్, నమ్ముల కిరణ్, దొంతరబోయిన శ్రీకాంత్, జిల్లా వెంకటేశం, మిద్దెల మధు, గోపగోని లింగస్వామి, అసద్ అలీ, సమీర్ జవాజి,మహేష్, బొడిగె రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి

## సీనియర్ నాయకులు ఒర్సు నరసింహారావు

*నాగార్జునసాగర్, నవంబర్ 05,ప్రభాతవార్త:*



కాంగ్రెస్‌పార్టీ గెలుపుతోనే ప్రజలందరికీ మేలు కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒర్సు నరసింహారావు అన్నారు. ఆదివారం పైలాన్ కాలనీలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సాగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందు తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకు వస్తుందని అన్నారు.జానారెడ్డి చేసిన అభివృద్ధి ఆయనను గెలిపి స్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను గెలిపించాలి


*చిట్యాల రూరల్, నవంబర్ 05,ప్రభాతవార్త:*



రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్ కోరారు. చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలోని వివిధ ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ఆమె ప్రారంభించారు. పార్టీ నాయకులు మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమపథకాలు, మెనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ కొలను సతీష్, ఉప సర్పంచ్ ఆనగంటి కిరణ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అంతటి శివకుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

*చిట్యాల,నవంబర్ 05, ప్రభాతవార్త:*



మున్సిపాలిటీలోని 1వ వార్డుకు చెందిన శివనేనిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అధ్యక్షులు నూతి సైదులు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేమలు వీరేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నూతిరేణుక, రుద్రవరం లక్ష్మమ్మ, రుద్రవరం ప్రశాంతి, రుద్రవరం లక్ష్మమ్మ, రుద్రవరం జానమ్మ, రుద్రవరం రాములు, రుద్రవరం బాబు, రుద్రవరం వినయ్, రుద్రవరం మధు, శివరాత్రి ముత్తయ్య, దేవనాక పాండు, ఎదగాని కన్నయ్య తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిక

*చిట్యాల,నవంబర్ 05, ప్రభాతవార్త :*



మండలంలోని వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఏర్పుల నరేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పార్టీ పట్టణఅధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కోనేటి ఎల్లయ్య, గోధుమగడ్డ జలందర్‌రెడ్డి, పోలేపల్లి సత్యనారాయణ, చిత్రకంటి ప్రవీణ్, పాల ఉశయ్య తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లోకి చేరికలు

*నాగార్జునసాగర్, నవంబర్ 05,ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి ఆధ్వర్యంలో 12వ వార్డు నుండి 25 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# చిరుమర్తి గెలుపుకు కోసం తనయుని ప్రచారం

*నార్కట్‌పల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త*

నకిరేకల్ శాసన సభ్యులుగా చిరుమర్తి లింగయ్య గెలుపుకోసం ఆయన కుమారుడు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోఇ 7, 8 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకోసం అమలు చేస్తున్న పంక్షుమ పథకాలను నూరు శాతం మన నియోజకవర్గంలో అర్హులకు అందేలా చూస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న చిరుమర్తిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.మ ప్రాంతం నూరు శాతం అభివృద్ధి చెందడానికి బిఆర్ఎస్‌కు మద్దతునివ్వాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, దేవేందర్, శ్రీనివాస్, నడింపల్లి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.






# నకిరేకల్ కాంగ్రెస్‌పార్టీలో చేరికలు

*నకిరేకల్, నవంబర్ 5, ప్రభాతవార్త*



మండలంలోని మంగళపల్లికి చెందిన పలువురు వివిధ పార్టీలకు రాజీనామా చేసి ఎఐసిసి మెంబర్ పర్వేజ్,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మంగళ పల్లి గ్రామానికి చెందిన వార్డుమేంబర్లు పెరుమళ్ళ నాగయ్య, పద్మ వెంకటేశ్వర్లు ,కందికంటి జ్యోతిపిచ్చయ్య, గొడ్డేటి లక్ష్మీక్రిష్ణ, కట్ట దన్‌రాజ్, యువకులు గాదరి మోహన్‌తో సహాపలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉపసర ్పంచి చింతల శ్రీనుయాదవ్, ,వార్డు సభ్యులు కందికంటి సంధ్య అంజయ్య, ఎస్ఎంసి చైర్మన్ సురేష్‌గౌడ్, బొల్లేద్దు లక్ష్మయ్య, గుండాల సోమయ్య గారు పాల్గొన్నారు.

# నకిరేకల్ సిపిఎం అభ్యర్థిగా బొజ్జ చిన్న వెంకులు

*నకిరేకల్, నవంబర్ 5, ప్రభాతవార్త*



నకిరేకల్ సిపిఎం పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గంలోని కేతేపల్లి మండలానికి చెందిన సీపిఎం సీనియర్ నాయకులు బొజ్జ చిన్నవెంకులును అభ్యర్థిగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ఆయన అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తూ ఆదివారం నిర్ణయం తీసుకుంది. కాగా నియోజకవర్గంలోని కేతేపల్లి మండలానికి చెందిన బొజ్జ చిన్నవెంకులు సిపిఎం పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. పార్టీ సభ్యునిగా, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యునిగా, రైతు సంఘం సభ్యునిగా,మండలంలోని ఇనుపాముల సర్పంచిగా, కేతేపల్లి మండల కార్యదర్శిగా, పిఎసిఎస్ చైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం బొజ్జ చిన్న వెంకులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేస్తూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈసందర్భంగా ఆయన నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యుద్ధభేరిని విజయవంతం చేయాలి

*చిట్యాల,నవంబర్ 05, ప్రభాతవార్త:*



ఛలో ఇంద్రపార్క్ నవంబర్ 5న మాదిగల యుద్ధభేరి విజయవంతం చేయాలని నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ టిఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. యుద్ధభేరి కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో మాదిగలకు సామాజిక న్యాయం జరగాలని మాదిగల జనాభా దామాశ ప్రకారం సీట్ల జరగాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలన్ని తమ వైఖరిని ప్రకటించేవిధంగా పోరాటం చేయాలన్నారు. అదేవిధంగా రాబోయే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విధంగా అన్ని రాజకీయ పక్షాల అధికార బిజెపి మీద ఒత్తిడి పెంచాలి. జాతీయ ప్రధాన కార్యదర్శి మేడి నరసింహ మాదిగ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు చింత సైదులు, పోకల ఉదయ్ మాదిగ, మీసాల శ్రీకాంత్ మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ చిత్రగంటి నవీన్‌కుమార్ మాదిగ, జిట్ల సాయి వర్ధన్‌రాజు మాదిగ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ఆరు గ్యారంటీ స్కీంలు

## బిఆర్ఎస్ మోసపూరిత హామీలను నమ్మొద్దు
## నల్లగొండను అన్ని రంగాలలో అభివృద్ధి చెస్తా
## కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, నవంబర్ 05, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీ స్కీంలను ఖచ్చితంగా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్,నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్లగొండపట్టణంలో 43,45,47 వార్డులలోమున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్,నల్లగొండ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రిశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆమేర్, ఆయేషా ఫర్హాన్ ఖలీల్‌తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులోనిపలు కాలనీలో కోలాటాలు, డప్పుచప్పుల్లతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోమటిరెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలతో పాలనసాగించిందే తప్ప నల్లగొండను ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. నల్లగొండలో డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వకుండా పేద ప్రజలను వంచనకు గురి చేసిందని ఆరోపించారు. గత ఎన్నికల ముందు నల్లగొండ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని సిఎం కెసిఆర్‌కు ఎవరు అడ్డుపడ్డారని ఎందుకు అభివృద్ధిచేయలేదని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ మరోసారి నల్లగొండ ప్రజలను మోసం చేయడానికి వస్తాడని అతని మోసపూరిత మాటలు ఎవరు నమ్మవద్దని కోరారు. నియోజకవర్గంలో రోడ్డు అధ్వానంగా మారాయని, గుంటలు పడిన చోట కనీసం మట్టికూడ పోయలేదని విమర్శించారు. నల్లగొండ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం ఎమ్మెల్యే చేసింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. జండుబాం పెట్టుకొని ఏడవడం తనకు రాదని పేదప్రజల కన్నీళ్ళు తుడుస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఏస్థాయిలో ఉన్న వారానికి మూడు రోజులు ఇక్కడే ఉండి నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కృషిచేస్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్లు కేసానివేణుగోపాల్‌రెడ్డి, భాస్కర్, సమద్,ఫసహాత్ బాబా, కాంగ్రెస్ నాయకులు మునస ప్రసన్న బంగినపల్లి రవి, మునసనాగరాజు, నర్సింగ్ నవీన్, మునాస వినయ్,వంగాల అనిల్‌రెడ్డి, మహమ్మద్ రఫీ, వహీద్, వాజిద్, కొత్తపల్లిగణేష్,దాసరి రవి, కిరణ్, ఇబ్రహీం, ఇంతియాజ్, హుస్సేన్, పహీం, పాశం నరేష్‌రెడ్డి, ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, సూరేడ్డి సరస్వతి,పాదం అనిల్, జయ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పాటుపడే బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలి

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య



**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త:** అభివృద్ధికి పాటుపడే బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని , కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దని ఆ పార్టీ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని ఆరెగూడెం, మొర్సుగూడెం, చిన్నకాపర్తి, బొయగుబ్బ, మొగిలిదోరి గ్రామాల్లో ఆపార్టీ శ్రేణులు,నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు సంక్షేమ పథకాలు, బిఆర్ఎస్ మెనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ, బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయనకు కోలాట నృత్యాలతో పాటు బాణాసంచాకాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లోని ప్రజలతో మమేకమై ప్రధాన కూడళ్ళకు చేరుకొని చిరుమర్తి ప్రసంగించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. అన్ని గ్రామాల్లో గల్లీ గల్లీకి సిసి రోడ్డు వేశారన్నారు. బిటిరోడ్డుపనులు జరగుతున్నాయని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో వివరాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కెసిఆర్ మూడోసారిముఖ్యమంత్రి అయితే తెల్లరేషన్‌కార్డు కలిగిన కుటుంబానికి సన్నబియ్యం, ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3వేలు,గ్యాస్ సిలిండర్ 400లకు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. రైతుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ రైతుబీమా, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. గత నాలుగున్నరేళ్ళలో నేను చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధికమెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బోయగుబ్బ గ్రామానికి చెందిన గురిజ జగదీష్ ఇటీవల మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిపిల కొలను సునీత వెంకటేశ్, వ్యవసాయమార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచులు బోయపల్లి వాణిశ్రీనివాస్‌గౌడ్, ఆరూరిలాలమ్మస్వామి, మర్రి జలందర్‌రెడ్డి, కక్కిరేణి బొందయ్య, ఎంపిటిసి సభ్యులు ముద్దసాని సీతారమణారెడ్డి, ఉప్పరబోయిన అంజమ్మస్వామి, పెద్దబోయిన సత్తయ్య యాదవ్, దేవరపల్లి సత్తిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రుద్రారపు బిక్షం,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల అయిలయ్య,ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, యువజన మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజురెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రేగులగడ్డ స్వామి, పెర్క సైదులు, గుండె రమేష్, బండారు ప్రభాకర్‌రెడ్డి, పంతంగి మధనాచారి,బూత్ కన్వీనర్ గురిజశివకుమార్, నాయకులు గుత్తా శ్రీనివాస్‌రెడ్డి, లక్కకృష్ణయ్య, జనగాం నర్సింహగౌడ్, కర్నాటి ఉప్పల్‌రెడ్డి, చెరుకు మదు, కందాటి రమేష్‌రెడ్డి, బాతరాజు రవీందర్, గుంటోజు యాదగిరి, పోట్లపల్లి చిన్నస్వామి, తిరుమల య్య, దేవిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వలిగొండ రామచంద్రం, హెచ్చుస్వామి, దుర్గయ్య, బషీర్, నరేష్, బొడిగె ప్రభాకర్, మోకిడి వినయ్, పొలిమెర నవీన్, బొడిగె సాయికుమార్, రావుల మధు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పైళ్ల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**బీబీనగర్, నవంబర్ 5 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన బిజెపి, వివిధ పార్టీలకు చెందిన సుమారు 20 మంది యువకులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో వాకిటి అనిల్‌రెడ్డి, దమ్మాటి మహేష్, వస్పరి నవీన్, సాయి, క్రిష్ణ, అనిల్, శివ, శ్రీధర్, కడెం వంశీ, బున్ని, అక్షయ్ భారత్, శివ, మనోజిలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్, మీసాల రాములు, కడెం కిరణ్‌కుమార , కొండమడుగు నాయకులు కడెం విక్రమ్, మంద భాస్కర్, గోరిగె వెంకటేశం, కడెం కిషోర్ తదితరులున్నారు.



# బిఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలి

## -బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు



**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త :**గ్రామస్థాయిలో పార్టీ నాయకత్వంతో పాటు కార్యకర్తలు సమన్వయంతో బిఆర్ఎస్ బలోపేతానికి సైనికుల్లాగా పనిచేయాలని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ మండలం అవంతీపురం, బాదలాపురం గ్రామపంచాయతీలకు చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 150మంది



గుమ్మడెల్లి సోమయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారందరకీ ఎమ్మెల్యే గులాభీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, తుమ్మల ఫణికుమార్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో పంతంగి శ్రీనివాస్, గుమ్మడెల్లి సురేందర్, మోర శ్రీధర్, అనిల్, బిక్షం, వెంకటయ్య, సాలయ్య, రమణయ్య, పెద వెంకటయ్య, అచ్చయ్య, రమేష్, చినసోమయ్య, వెంకటేశ్వర్లు, ఏసు, కృష్ణ, సైదులు, రామయ్య, చినవెంకటయ్య, అంజయ్య, పురుషోత్తంలున్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు తమ్ముల ఫణీకుమార్ అధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కోసం మళ్లీ బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబు,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సైదులుయాదవ్,పిఎసిఎస్ చైర్మన్లు శాగం అదిరెడ్డి, వెలిశెట్టి రామకృష్ణలున్నారు.

# జోరుగా ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

## గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం

**మోటకొండూర్ నవంబర్ 5, ప్రభాతవార్త:**మోటకొండూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, మాజీ సెక్రటరీ జనరల్ సరిబోయిన నర్సింగ్ యాదవ్, బొట్ల నరసింహ, జివిలికపల్లి వెంకటేష్, ఎలేందర్, జహంగీర్, పాండు, దడిగే, మధు, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, బొట్ల మహేష్, బొట్ల ప్రశాంత్, కొరటికంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అక్రమ పాలనకు ఆరు గ్యారెంటీలతో చెక్

## భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి







**బీబీనగర్ ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పాతరేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు బీబీనగర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన గొల్లగూడెం రావి పహాడ్ సర్పంచ్లు గుండబోయిన రమేష్ యాదవ్ ఆవుర్ల శ్రీశైలం యాదవ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల రమేష్ యాదవ్ వాడు సభ్యులు జ్యోతి రెడ్డి బాలయ్య యాదవ్ తో పాటు జంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ కృష్ణమ్మ పలువురు వార్డు సభ్యులు రుద్ర వెల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాటు పలువురు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం బిత్తర పోతుందని ఓటమి సత్యమని తేలడంతో వారికి ఎటు పాలు పోవడం లేదని విమర్శించారు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయిందని మండిపడ్డారు నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటులో మెడికల్ కళాశాల ఏర్పాటులో విఫలమయ్యారని అన్నారు కాంగ్రెస్ కు అనుకూలంగా వీస్తున్న పవనాల్లో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం అన్నారు. అవినీతి అక్రమాలకు నిలయంగా మారిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత వెల్లలవుతుందని కాంగ్రెస్ రాజ్యం తెచ్చేందుకు ఉవ్విళూరుతున్నారని చెప్పారు. భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### కొండమడుగులో కుంభం సతీమణి, తనయుడు ఇంటింటి ప్రచారం....

మండలంలోని కొండమడుగు గ్రామంలో కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి కుంభం కిరణ్ జ్యోతి రెడ్డి, తనయుడు శ్రీరామ్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ శ్రేణులు స్వాగత నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్ మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ నాయకులు భాష బోయిన రమేష్ బండిమీది శ్రీరామ్, కడెం కుమార్ కౌడే సురేష్, దేశం ముత్యాలు చంద్ర గాని కొండల్ గౌడ్ బాలకృష్ణ గౌడ్ దేశం శ్రీనివాసు గౌడ్ అరిగే పోచయ్య కడెం బక్కయ్య, వట్నాల విజయసింహారావు, అరిగే శ్రీధర్, ఎండి అఫ్రోజ్ అలి, ఎండి అబేద్ అలీ, తోట మహేష్, అరిగే వెంకటేష్, పెంట బోయిన రాము, గంజి సాయి, మంద పెంటయ్య, మునిగళ్ళ కృష్ణ,బర్మ నర్సింహా పంజాల పాండు గౌడ్, శేషు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### కుంభం గెలుపు కోసం పాదయాత్ర....

భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంబం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం రుద్రవల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రుద్రవల్లి గ్రామం నుండి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి పాదాల వరకు సుమారుగా 50 మంది పాదయాత్ర చేపట్టారు . ఇట్టి పాదయాత్రకు బీబీనగర్ పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ బీబీనగర్ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి వాళ్ళతో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు . పాదయాత్రలో పాల్గొన్న వారిని అభినందించి , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి అని కోరారు . గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పతకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించాలి అని కోరారు . భువనగిరి లో పలు పార్టీల నుండి జరుగుతున్న చేరికలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నిదర్శనం అని చెప్పారు . రాష్ట్రంలో ఎక్కడ చుసిన కాంగ్రెస్ పార్టీ గాలులు వీస్తున్నాయి అని చెప్పారు . రాష్ట్రంల కాంగ్రెస్ పార్టీ తప్పకుండ అధికారంలోకి వస్తుంది అని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టంటం భార్గవ్ , ఎస్ టి సెల్ నాయకులు రాజేందర్ నాయక్ , సతీష్ నాయక్ , మరియు మండల నాయకులు లోకదాస్ ఉప్పలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ శివ , బండారి కిషోర్ గౌడ్ , రాళ్లబండి మహేష్ , రుద్రవల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండాల రమేష్ గౌడ్ , వెంకటేష్ , మురళీధర్ రెడ్డి , పాండాల లక్ష్మణ్ , రాగీరు బాలరాజు , నవీన్ నరేందర్ , గోరకంటి ప్రసాద్ , అశోక్ కొమిరె నాని , పండాల శ్రీనివాస్ , రాజు , వినోద్ , నాగరాజు , వెంకటేష్ , మహేష్ , గణేష్ , ప్రవీణ్ , శివ , లక్ష్మణ్ పాల్గొన్నారు




# ఆలేరులో మండలం కోసం కేసులు

## భువనగిరిలో మండలం ప్రకటిస్తూ ఉత్తర్వులు

## ఇద్దరు ఎమ్మెల్యేల తీరుపై గాడిపల్లి ఘాటు లేఖ

**రాజాపేట ప్రభాతవార్త:** మండలం కోసం పోరాడిన వారిపై ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత కేసులు నమోదు చేయించగా, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కొత్తగా ఆరూర్ మండలాన్ని సాధించుకున్నాడని రఘునాథపురం గ్రామ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి లేఖను పంపారు. రఘునాథపురం మండలం అన్ని విధాల అర్హతలు ఉండగా 430 రోజులపాటు రిలే దీక్షలు చేయగా స్పందించని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, 100వ రోజు చేపట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో పాల్గొన్న తనతోపాటు మరో 15 మందిపై కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. అదే భువనగిరి మండలంలో ఆరూర్ మండలం కోసం పోరాటం చేస్తుండగా మండలంగా ప్రకటిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే కొన్ని గంటల ముందు ఎమ్మెవ్య పైళ్ల శేఖర్ రెడ్డి ప్రభుత్వ ఉత్తర్వులను ప్రత్యేక శ్రద్ధ వహించి జారీ చేయించుకున్నాడని వివరిస్తూ ఆలేరు ఎమ్మెల్యే భువనగిరి ఎమ్మెల్యేల మధ్య వ్యత్యాసాన్ని తెలిపారు. రఘునాథపురం ప్రజల అభీష్టం మేరకు తప్పని పరిస్థితుల్లో బీఆర్ఎస్‌ను వదిలి వెళుతున్నట్లు గాడిపల్లి శ్రవణ్ కుమార్ చెప్పారు. తనతో పాటు మరికొందరు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

# భువనగిరి నియోజకవర్గం సిపిఎం అభ్యర్థిగా కొండమడుగు నరసింహను ఆదరించండి

## సిపిఎం మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు




**భువనగిరి ప్రభాతవార్త:** భువనగిరి నియోజకవర్గం సిపిఎం పార్టీ అభ్యర్థిగా కొండమడుగు నరసింహను నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సిపిఎం భువనగిరి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొని,



మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి కొండమడుగు నరసింహను భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని, ప్రజా ఉద్యమాలను ప్రజల గొంతుకను శాసనసభలలో వినిపించేందుకు నరసింహకు అమూల్యమైన ఓటు వేయాలని వారు కోరారు. భువనగిరి నియోజకవర్గంలో నిరంతరం ప్రజా సమస్యలపై పని చేసే సిపిఎం పార్టీకే ఓటు అడిగే నైతిక హక్కు ఉందని, ప్రజలు సిపిఎం పోరాటాలను బలపరిచే విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వరగన సభ్యులు కల్లూరి మల్లేశం, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, నాయకులు సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, దయ్యాల నర్సింహ, బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేష్, బోలగాని జయరాములు, వనం రాజు, ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

### కుంభం గెలుపుకై యాదాద్రి వరకు యువకుల పాదయాత్ర




**భువనగిరి ప్రభాతవార్త:** భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ బీబీనగర్ మండల్ రుద్రవెల్లి గ్రామానికకి చెందిన యువకులు ఆదివారం ఆ గ్రామం నుండి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పాదాల వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర బృందానికి అనిల్‌కుమార్ రెడ్డి కుమారుడు శ్రీరామ్ రెడ్డి తన అనుచరులతో కలిసి భువనగిరి పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆలయం వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు యువతి యువకులు కాంగ్రెస్ గెలుపుకును కోరుకుంటున్నారని, కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం నిరుద్యోగులకు ఉద్యోగం కలుగుతుందని భావిస్తున్న నేపథ్యంలో నేడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందని అన్నారు. భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆలోచించి అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# సమన్వయంతో బిఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

## వివిధ పార్టీల నుండి 450మంది బిఆర్ఎస్‌లో చేరిక

*మిర్యాలగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధిని చూసి అదరించాలని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. స్థానిక వైదేవికాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో అదివారం కాంగ్రెస్, సిపిఎం, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సుమారు 450మంది అయా పార్టీలకు రాజీనామా చేసి భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారందరికి గులాబి కండువాలు కప్పి అహ్వానించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ అయా ప్రాంతాల్లో సమన్వయంతో బిఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణంలోని 48వ వార్డు సీతారాంపురం వార్డుకు చెందిన చిట్టిపోలు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో 100మంది కార్యకర్తలు, సురేందర్, శ్రీధర్, అనిల్, బిక్షం, బాలయ్య, రమణయ్య, పెద్ద వెంకటయ్య, అచ్చయ్య,కార్పెంటర్ అసోసియేషన్ జిల్లా నాయకులు ఈశ్వరాచారి అధ్వర్యంలో 100మంది





బిఆర్ఎస్‌లో చేరారు ఈకార్య కమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ప ట్టణ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బి అర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగార్జునా చారి, బిఆర్ఎస్ మండల పార్టీ అ ధ్యక్షులుమట్టపల్లి సైదులుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

## అవినీతి ప్రభుత్వాలకు ఓటుతో బుద్ది చెప్పాలి

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 5 ప్రభాతవార్త*

అవినీతి ప్రభుత్వాలకు చరమగీతం పాడేందుకు ప్రతి ఓటరు చైతన్యవంతంగా అలోచించి ఓటు వేయాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి కోరింది. అదివారం పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఓటరు చైతన్య కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా టిపిజాక్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ దర్శనం నర్సింహా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అకాంక్షలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా వ్యవహరిస్తూ అన్ని రంగాలను ప్రైవేట్‌పరం చేస్తూ అవినీతితో ప్రజాధనం దోపిడిలకు పాల్పడుతున్నారని అరోపించారు. అధికార కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను



గద్దెదించేందుకు ప్రతి ఓటరు చైతన్యవంతంతో అలోచించి ప్రజా అకాంక్షల కోసం పాటుపడే పార్టీలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామయ్య, బిక్షమయ్య, మంద రంజి తదితరులు పాల్గొన్నారు.

## రామానుజాచార్యులు సేవలు చిరస్మరణీయం

*మిర్యాలగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త*

ఉత్తమ ఉపాధ్యాయు రాష్ట్రపతి అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు సేవలు చిరస్మరణీయమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. అదివారం మిర్యాలగూడ పట్టణంలో లయన్ రామానుజాచార్యులు పార్థివవేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యారంగంతో పాటు సామాజిక రంగాల్లో ఎనలేని సేవలు అందించిన మానవతామూర్తి అని కొనియాడారు. అనంతరం దహన సంస్కారాల కార్యక్రమంలో భాగంగా పాడెను మోసి అశ్రునివాళులర్పించారు. లయన్ రామానుజాచార్యులతో తమకు వీడదీయరాని అనుబంధం ఉందని, వారి



జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, కర్నాటి రమేష్, గుడిపాటి సైదులుబాబు తదితరులున్నారు.

## వర్గీకరణ సాధించినప్పుడే మాదిగల గెలుపు..భవిష్యత్తు

*మిర్యాలగూడ,నవంబర్ 5 ప్రభాతవార్త*

ఈనెల 11న హైద్రాబాద్ నగరంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగ జాతి యావత్తు తరలిరావాలని ఎంఅర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ అన్నారు. అదివారం రాత్రి పట్టణంలోని గాంధీనగర్‌లో



మిర్యాలగూడ నియోజకవర్గ సన్నాహాక సభలో మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 30న ఎన్నికలు జరగనున్నాయని, బిఅర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఓట్ల కోసం తిరుతున్నాయని, మేము మాదిగ జాతి బిడ్డల భవిష్యత్ కోసం తిరుగుతున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధంచేంత వరకు ఏ పార్టీ వారు గెలిసిన, ఓటమి చెందిన మాదిగలకు ఒరిగేది ఏమిలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించినప్పుడే మాదిగల గెలుపు అని , మన భవిష్యత్ మన పిలల్ల భవిష్యత్ బాగుడుపడుతుందన్నారు. మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మంద కృష్ణమాదిగకు ఎంఅర్‌పిఎస్ అధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమయ్య, ధైద సత్యంమాదిగ, రాజశేఖర్, రామకృష్ణ, అకారం సైదులు, మచ్చ ఏడుకొండలు, విజయ్, పోలగాని వెంకటేష్‌గౌడ్, విహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు అహ్మాద్‌ఖాన్, నాగరాజు, ధైద శ్రీను, మోహన్, నూకపంగ శ్రావణ్‌కుమార్, ధైద కిరణ్, ధైద గోపి, శంకర్, నరేష్, తలకొప్పుల సైదులుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎల్‌పి నేత జానారెడ్డి పరామర్శ

*మిర్యాలగూడ క్రైం,నవంబర్ 5 ప్రభాతవార్త*

చిన్ననాటి మిత్రుడు, క్లాస్‌మేట్,ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు అకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అదివారం అయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అవేదన వ్యక్తం చేశారు. రామానుజాచార్యులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. అయన వెంట డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, పిసిసిమెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎంఎ సలీం, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్యయాదవ్, కోట శ్రీనివాస్‌రావులున్నారు.






## మిర్యాలగూడ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగారెడ్డి

*మిర్యాలగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త*



ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయనున్న సిపిఎం పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను అదివారం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 14మంది పేర్లను ప్రకటించారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుండి సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జూలకంటి రంగారెడ్డి పేరును ఖరారు చేశారు. మిర్యాలగూడ ని యో జకవర్గంలోనే కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే కార్మిక, కర్షక నాయకుడిగా రంగన్నకు పేరొంది.1994 నుండి ఇప్పటి వరకు జరిగిన శాసనసభ ఎన్నికల్లో అరుసార్లు పోటీ చేసి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. 2023 నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రంగారెడ్డి సిపిఎం పార్టీ నుండి మరోసారి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ,..తన వద్దకు వచ్చిన ఏ సమస్య అయినా పరిష్కరించేందుకు కృషి చేసే నాయకుడుగా రంగన్నకు పేరొంది.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా సీనియర్ నాయకుడు నీరుకంటి నారాయణను నియమిస్తూ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ నియామకపత్రాన్ని జారీ చేశారు. అదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అదేశాలతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఎ సలీంలు నియామపత్రాన్ని నారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, పిసిసి డెలిగేట్ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

*మిర్యాలగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని వైజంక్షన్ వద్ద అదివారం హనుమాన్ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసే 54 అడుగుల హనుమాన్ విగ్రహ ప్రతిస్థాపన కోసం చేపట్టిన భూమి పూజ కార్యక్రమంలో భాం గ్గవ్-నాగలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. పూజారులు శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు కుశలయ్య, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, సైదిరెడ్డి, రేపల రమేష్, శ్రావణ్, అమృతం సత్యం తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్‌పీతోనే బహుజనులకు రాజ్యాధికారం

### బఎస్పీలో వివిధ పార్టీకి చెందిన కార్యకర్తలు చేరికలు

<u>పెన్‌పహాడ్, నవంబర్ 5, ప్రభాతవార్త:</u>

బీఎస్పీ పార్టీతోనే బహుజనులకు రాజ్యాధికారం చేకూరుతుందని, బీఎస్పీ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మాచారం దుపాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఏండ్లు గడిచిన 90 శాతం ఉన్న బీసీలు బీసీలుగానే ఉన్నారని ఒక్క శాతం ఉన్న బీసీలు బహుజనులకు రాజ్యాధికారం అందించకుండా పరిపాలన సాగిస్తున్నారని ఈ దొరల, రెడ్ల పరిపాలన అంతం కావాలంటే రానున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం అంతకుముందు బీఎస్‌పీ మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. వివిద గ్రామాలకు చెందిన పార్టీల కార్యకర్తలు బీఎస్పీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి



ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీంపంగి నాగరాజు, అసెంబ్లీ అధ్యక్షులు నకిరేకంటి వెంకన్న, బీఎస్పీ నాయకులు ఆవుల అంజయ్య, బొలక్క లింగయ్య, ఒగ్గు వెంకన్న, రణపంగ శ్రవణ్, మచ్చ నరేష్, ఒగ్గు కిరణ్, కొండమీది బుచ్చిబాబు, గూడపూరి దుర్గాప్రసాద్, గుగ్గిల్ల సాంసంగ్ మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>

ఆలేరులో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి, రామ్‌శెట్టి పల్లి, కొండాపురం, శ్రీనివాస్‌పురం, గోపాల్పురం, నాగాయపల్లి తండా, నాగయ్యపల్లి, చిన్న లక్ష్మాపురం, మాదాపురం గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అనేకం అని అన్నారు. పుట్టిన వ్యక్తి నుండి చనిపోయే వ్యక్తి వరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. పుట్టిన వ్యక్తి నుండి కేసీఆర్ కిట్టు, రూ.12వేల వ్యాక్సినేషన్ పైసల్ అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్, రైతు బీమా, రైతు బంధు, ముఖ్యమంత్రి సహాయ నిధి ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. 24 గంటల ఉచిత కరెంటు రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని అననఆనరు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల లాంటి అనేక పథకాలను అమలు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం



అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరేణి నరసింహారెడ్డి, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపుకోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి

<u>భువనగిరి ప్రభాతవార్త:</u>

జరుగుతున్న ఎన్నికల సమరంలో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త కసితో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం దీప్తి హోటల్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ అధ్యక్షతన జరిగిన భువనగిరి ముఖ్య కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సందర్భంగా నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, పోతనక ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్, బద్దె జహంగీర్, దొనకొండ వనిత మాట్లాడుతూ.. పిలుపునిచ్చారు. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అన్ని వర్గాల ప్రజలను నిరుద్యోగులను, మహిళలను దగా చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్ద దించడమే ప్రధాన



లక్ష్యంగా కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి చేతి గుర్తుపై ఓట్లు వేయించాలని కోరారు. భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న పైళ్ల శేఖర్ రెడ్డి ఈ ప్రాంతానికి చేసింది శూన్యమని విమర్శించారు. ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టక నిర్లక్ష్యంగా చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని విమర్శించారు. ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థిని చిత్తుగా ఊడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పిట్టల బాలరాజు, చామల రవీందర్ లాల్ రాజు, ఆబేద్ అలీ, వెంకటేష్ నాయక్ తదితరులు మాట్లాడగా సమావేశానికి వెయ్యి మంది కార్యకర్తలు హాజరయ్యారు.

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలి

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలని మండల బీసీ నాయకులు సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్ పార్టీ అధిష్టానానికి సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి 2001 నుండి ఒకే సామాజిక వర్గానికి పార్టీ అధ్యక్ష పదవి కేటాయించడం జరిగిందని తెలిపారు. బీసీలు జెండాలు మోయడానికి, జైజైలు కొట్టడానికి పరిమితమయ్యారని తెలిపారు. ఓట్లు మావి, ఓర్పు మాది, శ్రమ బీసీలది పదవులు మాత్రం ఒకే వర్గానికి అని ప్రశ్నించారు. బీసీలకు మండల పార్టీ అధ్యక్ష పదవి కేటాయించనిచో తీవ్ర పరిణామాలు బీఆర్ఎస్ పార్టీ ఎదుర్కొంటుందని తెలిపారు. మండలంలోని బీసీలందరూ ఏకమై కార్యాచరణ రూపొదింస్తామని తెలిపారు. ఇప్పటికైనా బీసీలకు మండల పార్టీ అధ్యక్షుడు కేటాయించి, బీసీలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>



రాజాపేట కాంగ్రెస్ నాయకులు గౌటే శ్రీనివాస్, గౌటే సాయి, బీజేపీ యూత్ నుండి రంగల్ల కిరణ్‌లు ఆదివారం డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ సందేల వెంకటేశం, ఆలేరు మార్కెట్ మాజీ డైరెక్టర్ ఉగ్రం నరసింహులు, మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్లకుదురు రాజు, మండల యువజన విభాగం సెక్రెటరీ జనరల్ గజ్జల రాజు, ఆకిరెడ్డి నరసయ్య, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కోయ బాలరాజు, ఎర్రోళ్ల కరణ్, పద్దోళ్ల కిరణ్ పాల్గొన్నారు.




## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన మిత్రులు

<u>నూతనకల్, నవంబర్ 5, ప్రభాతవార్త:</u>



మండల కేంద్రానికి చెందిన జూలూరి సతీష్ అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి మృతుడు సతీష్‌తో పాటు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన తన తోటి మిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా 40500 రూపాయలను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేస్, ఆగమల్లు శ్రీదర్, సంతోష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నమిల నుండి బీర్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>



రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పిన బీర్ల ఐలయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మ హరినాథ్ రెడ్డి తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ ప్రధాన కార్యదర్శి, చామకూర శేఖర్ రెడ్డి మాజీ మండల బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులు, రాపోలు భాస్కర్ రెడ్డి మాజీ బీఆర్ఎస్ నమిల గ్రామ ఉపాధ్యక్షులు, పాల్వాయి భరత్ రెడ్డి, జైతారం శ్రీనివాస్ రెడ్డి, పులి రాజు, గవ్వల శ్రీకాంత్, పులి పరుశురాం, పాల్వాయి నర్సి రెడ్డి, గొప్ప మధుసూదన్ రెడ్డి, సోమిడి ప్రభాకర్ రెడ్డి, జై తారపు యాకూబ్ రెడ్డి, పాల్వాయి యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్, జెట్ట సిద్ధులు పాల్గొన్నారు.

## శ్రద్ధా, భక్తులతో శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రత పూజ

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>

రాజాపేట మండల కేంద్రంలో ఉప్పల స్వప్న శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రత పూజ కార్యక్రమాన్ని శ్రద్ధ, భక్తులతో సాం ప్రదా నిర్వ హించారు. శనివారం ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు సుమారు 12 గంటల పాటు ఈ కార్యక్రమం జరిగింది. బ్రా హ్మణో త్తములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజ



కార్యక్రమాన్ని నిర్వహించగా వ్రత కార్యక్రమం జరిగింది. 7 వారాలుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రత పూజ నిర్వహించగా 8వ వారం శనివారం రోజు చెల్లింపు కార్యక్రమాన్ని జరుపుకున్నారు. సంకీర్తనలు, నామనర్చనలు, పాటలు, ప్రత్యేక పూజలు, 108 వెండి పుష్పాలతో అభిషేకాలు, పంచామృత అభిషేకం ఏడురకాల ప్రత్యేక వంటకాలతో నైవేద్య సమర్పణ మంగళహారతి భజనలు కార్యక్రమాన్ని జరుపుకున్నారు. బంధువులు, ఆప్తులు, పరిసర ప్రాంతాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రత సంకల్పం వల్ల కలిగే ప్రయోజనాలను బ్రాహ్మణోత్తములు వివరించారు. అనంతరం కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ సామూహిక భోజన కార్యక్రమాలు జరిగాయి.

# పదేండ్లలో ఆలేరును అభివృద్ధి చేశాం ఆశీర్వదించండి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

ఆలేరు నియోజకవర్గాన్ని తొమ్మిదన్నేరెండ్లుగా ఎంతో అభివృద్ధి చేశామని ఈ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీకి మూడవ సారి ఘన విజయం చేకూర్చాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఆదివారం మండల స్థాయి కార్యకర్తల, వివిధ పార్టీల చేరికలు బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్రంలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్, మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు అభివృద్ధి చేసి సాగు,త్రాగునీరు సమస్యను పరిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. రైతు బంధు, రైతు భీమా, వంటి అనేక పథకాలను అమలులోకి తెచ్చి దేశంలోనే తెలంగాణను ఉన్నత స్థితికి చేర్చారని అన్నారు. పేద వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో మాట తప్పని ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఆదర్శంగా నిలవనున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అమలు కానీ మెనిఫెస్టో అంశాలతో ప్రజల్లోకి వెళ్ళి ప్రజలను తప్పు పట్టిస్తున్నారని ఆరోపించారు. అబద్దాల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో ఘోరంగా ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి వివరించి టీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నికల్లో పనిచేసి పార్టీ ఘనవిజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఐదు వేల కోట్లు నిధులు



వెచ్చించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. కే.హెచ్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో మండలంలోని వివిధ పార్టీల నుండి భారీగా బీఆర్ఎస్‌లో కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు ఏపూరి సోమన్న, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య, యాస కవిత ఇంద్రారెడ్డి, టీ.పూర్ణచందర్‌రాజు, కోరే భిక్షపతి, పీ.హేమలత, ఎస్.అరుణ, గడ్డం దశరథ, బీ.ధనలక్ష్మి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడి అభివృద్ధిని పట్టించుకోలేదని, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య ఆరోపించారు. ఆదివారం మండలంలోని రహీంఖాన్‌పేట, పోతిరెడ్డిపల్లి, పల్లెపహాడ్, పారుపల్లి, ఉప్పల్‌పహాడ్, మోత్కూబావిగూడెం, టీ.రేపాక, కప్రాయిపల్లి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల మ్యానిఫెస్టోతో బడుగు బలహీన వర్గాలు, రైతాంగం అభివృద్ధి చెందుతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కల్లిబొల్లి మాటలు చెపుతూ మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే హామీలను నెరవేరుస్తామని ఆయన తెలిపారు. వివిధ వర్గాల ప్రజలను, రైతులను, కూలీలతో మాట్లాడుతూ ..



కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్త, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వై.లక్ష్మారెడ్డి, మండల నాయకులు ముద్దసాని సిద్దులుగౌడ్, కట్టకోల హనుమంతగౌడ్, డీ.నర్సింహాచారి, కందడి అనంతరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, పాల్గొన్నారు.

## కొండపైకి వాహన పార్కింగ్ టికెట్లు అమ్మకాల్లో యాదాద్రి ఉద్యోగుల చేతివాటం

### అక్రమాలకు పాల్పడుతున్న దేవస్థానం ఉద్యోగులపై వేటు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలకు కొండ కింద గల పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేసుకుంటే రూ.50 గాను, కొండపైకి వెళ్లే వాహనాలకు రూ.500 టిక్కెట్‌ను నిర్ణయించి కొండ కింద రూ.50 టిక్కెట్ గాను టెండర్ రూపంలో ఇవ్వడం జరిగింది. కాగా కొండపైకి వెళ్లే వాహనాలకు రూ.500 టిక్కెట్లను దేవస్థానం వారు, కెనరా బ్యాంక్ సిబ్బంది సహకారంతో నడిపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా భక్తుల ఫిర్యాదు మేరకు కొండ కింద రూ.500 టికెట్ ఇచ్చే దేవస్థాన ఉద్యోగులు, అక్కడ విధులు నిర్వహిస్తున్న వారు కొండపైకి వెళ్లే భక్తుల వాహనాలకు రూ.500 టికెట్ ఇచ్చి కొండపైకి వెళ్ళిన వాహనం తిరిగి వచ్చే క్రమంలో తిరిగి వారి దగ్గర నుంచి ఆ రసీదును తీసుకొని మళ్ళీ ఆ రసీదును కొండపైకి వెళ్లే భక్తులకు తిరిగి అమ్మకాలు జరుపుతున్నట్లుగా




ఫిర్యాదు రావడంతో స్పందించిన దేవస్థాన అధికారులు ఇట్టి విషయాన్ని గత రెండు రోజులుగా ఎంక్వయిరీ చేసి ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న యాదాద్రి దేవస్థానం రికార్డు అసిస్టెంట్ సస్పెండ్ చేశారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్‌ను బదిలీ చేశారు. అంతేకాకుండా కెనరా బ్యాంక్ కౌంటర్‌ను తొలగించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై ఇంకా ఎంక్వయిరీ చేసి ఎవరైనా ఉంటే వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయల అధికారులు తెలిపారు.

## బీర్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగారెడ్డి అండ్ సన్ రైజర్ టీం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

విజయ ఫార్మా అధినేత గొప్ప లింగారెడ్డి, సన్ రైజర్ టీం అనిల్ దొర, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కాకారం బాల్ రెడ్డి గొప్ప మహిపాల్ రెడ్డిలతో పాటు గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గాదె ప్రవీణ్, పాల బాల్ శెట్టి గౌడ్, పాల మహేష్ గౌడ్‌లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. మాదాపూర్ గ్రామం నుండి బీజేపీ నాయకులు గట్టు శ్రీకాంత్, మోత్కూపల్లి రఘుతోపాటు నాగాయపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు గుర్తు చేసూన ఒక్కసారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దత్తయపల్లి గ్రామ శాఖ దేవరుపల మల్లేష్, మండల నాయకులు, యూత్ అధ్యక్షుడు దానబోయిన నవీన్, గాదె యాదగిరి, దేవరుప్పుల బాలయ్య, ఐలయ్య, దానబోయిన బొందయ్య, కరుణాకర్, గుంటి మల్లేష్, గొప్ప కొండల్ రెడ్డి, కోట భాస్కర్, కొండం వెంకటేష్, కొడారి పరమేష్ యాదవ్, గాదె మల్లేష్, జేరిపోతుల చంద్రయ్య, జిట్టా కిషన్, దానబోయిన పోచయ్య, నరేష్, జిట్టా రవి, పల్లపు కర్ణాకర్, దానబోయిన ప్రవీణ్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గూడూరు నారాయణ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి ముందుకు వచ్చిన పోచంపల్లి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ భువనగిరి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు భారత రాంరెడ్డి, లక్ష్మరెడ్డి, మన్నె కృష్ణారెడ్డి, మన్నె జైపాల్ రెడ్డి, కొంగరి శ్రీకాంత్ రెడ్డి, కాసుల బుచ్చిరెడ్డి, కాసుల శ్యామ్ సుందర్, కొంగరి సాయి కిరణ్ రెడ్డి, కన్నెమోని శ్రీశైలం ఉన్నారు.




## కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు

**వలిగొండ, ప్రభాతవార్త :**



భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి, బీబీ నగర్, వలిగొండ, పోచంపల్లి మండలాల నుండి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరడంతో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విజయమే తథ్యం అన్న ధీమాతో ముందుకు సాగుతున్నారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో బీబీ నగర్ మండల ఎంపీటీసీ రజిత అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయిపాడ్ సర్పంచ్ పద్మశ్రీశైలం, గొల్లగూడెం సర్పంచ్ గుండెబోయిన రమేష్‌యాదవ్, మాదారం పీఏసీఎస్ డైరెక్టర్ మధునాయక్ వారి వారి అనుచరులు సుమారు 300ల మంది కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. భువనగిరి పట్టణ ఉపాధ్యక్షుడు బాబా ఆధ్వర్యంలో పహాడీనగర్ మాజీ కౌన్సిలర్ లాయక్ అహ్మద్, అహ్మద్‌బాబాతో పాటు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మండలంలోని గొల్నేపల్లికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదిరెడ్డి సంజీవరెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి 50 మంది తన అనుచరులతో కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా లింగరాజుపల్లి గ్రామానికి చెందిన యువకులు మూకుమ్మడిగా బైక్ ర్యాలీ నిర్వహించి కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని, చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆరు గ్యారంటీలతో మహిళలకు మేలు

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర మహిళా కార్యదర్శి శాంత ఫిలిప్స్ అన్నారు. ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సుజన ఆధ్వర్యంలో మహిళా సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మహిళా కార్యదర్శి శాంత ఫిలిప్స్, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మలు పాల్గొన్నారు. ఈ సమావేశంఓల శాంత ఫిలిప్స్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను వివరిస్తూ మహిళాలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, జెల్ల వెంకటమ్మ, కర్నాటి సుధారాణి, సూరపల్లి స్వప్న, కుక్క పార్వతమ్మ, సొల్లు మమత తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి సిపిఎం అభ్యర్థిగా కొండముడుగు నరసింహ

**భువనగిరి, ప్రభాతవార్త:**



భువనగిరి నియోజకవర్గం సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకుడు కొండమడుగు నరసింహ పేరును ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో పార్టీ పరంగా జరిగిన అనేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. యాదాద్రి జిల్లా ఏర్పడిన అనంతరం జరిగిన జిల్లాలోని అనేక ప్రజా సమస్యలపై పార్టీ ఉద్యమాలను తీసుకొచ్చారు. ఎన్నికల సమరానికి నేటి నుండి ఆయన సమాయత్తం కానున్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం బిజెపియే

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 5 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం బిజెపియే అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ, మండల శక్తి కేంద్రాల ఇంచార్జ్, బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ దేశంలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. బిజెపి మతతత్వ పార్టీ కాదని, అన్ని వర్గాల శ్రేయస్సు కోరుకునే లౌకిక పార్టీఅని అన్నారు. ముస్లింలకు త్రిపుల్ తలాక్ తొలగించి ముస్లిం మహిళలకు బిజెపి ప్రభుత్వం పెద్ద పీటవేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం షాపులు నడుపుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రతి గడపకు చేరవేయాలని, దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు కష్టపడి పని చేస్తే హుజూర్‌నగర్‌లో ఖచ్చితంగా బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్సీ రవికుమార్, ప్రభారి ఈవి.రమేష్, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, నాయకులు సురేష్, అంబళ్ల నరేష్, ఇంటి రవి, గోపిరెడ్డి, గుండెబోయిన వీరబాబు, కొండా హరీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి చేరికలు

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 5 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడప గడపకుచేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో నన్నెపంగు బాలసైదులు, పాతకోటి సోమయ్య, నన్నెపంగు ముత్తయ్య, శాంసోను, హుస్సేన్, విజయ్, సైదులు, శ్రీకాంత్, రాపోలు నాగరాజు, పోతురాజు జయమ్మ, పాల్వాయి అనిల్, రెడపంగు శ్రీను, నాగమణి తదితరులు చేరారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వైఎస్సార్ టిపి జిల్లా విభజన విభాగం కార్యదర్శి రాంశెట్టి మురళితోపాటు పీక్లానాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపిటిసి లకావత్ సుభద్ర, మేళ్ళచెరువుకు చెందిన పొనగండ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రం శంభిరెడ్డి, శేషం వెంకటరామయ్యలు బిజెపికి రాజీనామా చేసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస పార్టీలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో చేరారు.

# రాజ్యాంగం, రిజర్వేషన్‌ల ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం సంతకాల సేకరణ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*



రాజ్యాంగం, రిజర్వేషన్లు ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం సామాజిక న్యాయం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు కోసం ఆదివారం నేరేడుచర్లలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయనినరేంద్ర మోడీ సర్కారు మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు జరపాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా దళితుల హక్కులు కాపాడాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు జరపాలని డిమాండ్ చేశారు. దళితుల హక్కుల కోసం డిసెంబర్ 4న చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రకమిటి సభ్యులు కొదమగుండ్ల నగేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు ఇంజమూరి వెంకటయ్య, నందిగామ సైదులు, కందగట్ల అనంత ప్రకాష్, రావుల సత్యం, లక్ష్మి, చిలకరాజు శ్రీను, తిరపతయ్య, కృష్ణ, కోదాటి సైదులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీక్లానాయక్‌తండాలో కాంగ్రెస్ పార్టీకి బిగ్‌షాక్

*చింతలపాలెం నవంబర్ 5 ప్రభాతవార్త*



మండలపరిదిలోని పీక్లానాయక్ తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి లకావత్ రామారావు సతీమణి లకావత్ సుభద్ర కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అన్ని విధాలుగా పార్టీ తోడుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తీర్పు అనుకూలంగా రావాలని పూజలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*

ఆంధ్ర ప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో సుప్రీంకోర్టులో తీర్పు అనుకూలంగా రావాలని నేరేడుచర్లకు చెందిన చంద్రబాబు అభిమానులు ప్రముఖ పుణ్యక్షేత్రం ఎర్రవరంలోని బాల ఉగ్రనరసింహస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి రమేష్ మాట్లాడుతూ వైఎస్.జగన్ ప్రభుత్వం అక్రమ కేసుల్లో అరెస్ట్ అయి 53 రోజులు జైలుశిక్ష అనుభవించి మధ్యంతర బెయిల్‌పై వచ్చారన్నారు. నవంబర్ 8న సుప్రీంకోర్టులో ఈ కేసు విషయమై అనుకూల తీర్పు వచ్చి చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని ఎర్రారంలో పూజలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర క్రాంతికుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు, చెరుకుమల్లి కిషోర్, నారాయణ, మాల్యాద్రి, యారవ సురేష్, సుంకర ప్రదీప్తి, తిరుపతమ్మ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, సంగీత, ఆదిలక్ష్మి, అనిత,సుబ్బమ్మ, సుమ, లక్ష్మి, కోటేశ్వరమ్మ, వెంగమ్మ, రమాదేవి, రమణమ్మ, నాగేశ్వరరావు, జయమ్మ, పరిమళ, అల్లు నాగభూషణం, అలీ, నేలపట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సేవకే రాజకీయాల్లోకి వచ్చా

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ అభివృద్ధి ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలీకళ్యాణ మండపంలో కార్మిక సంఘ నాయకులు పచ్చిపాల ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్మికసంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొని మాట్లాడారు. రోజు రోజుకీ ప్రజల్లో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజాదరణ పెరుగుతుందని అవి చూసి ప్రతిపక్ష నేతలు ఓర్వలేక మోసపూరితరాజకీయాలు చేస్తున్నారని ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గరనుండి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ 20ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం 5 సంవత్సరాల్లో చేసి చూపించానని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ రాజకీయ భూస్థాపితం కావడం ఖాయం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెంది ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజకీయంగా భూస్థాపితం కావడం ఖాయమని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలు అన్నారు. ఆదివారం బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరిన గట్టు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఆయన నివాసంలో మాట్లాడుతూ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తానని ఉత్తరకుమార మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఓటమితో హుజూర్‌నగర్‌ను ఖాళీ చేయకతప్పదన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నేతలు 24 గంటల ఉచిత కరెంటు వద్దని, దండగని చెప్పి రైతులకు అన్యాయం చేసేలా మాట్లాడుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలను కెసిఆర్ అమలు చేస్తున్న తీరు నచ్చి బిజెపి కీలక నాయకుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి పార్టీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. గట్టు శ్రీకాంత్‌రెడ్డి అభిమానులు, బిజెపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరడం హర్షణీయమన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేకపోయినందుకు బాధపడుతున్నానని అన్నారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఉరుకులు పెట్టిస్తున్నారని అన్నారు. హుజూర్‌నగర్ మరింత అభివృద్ధి చెందాలంటే ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపికి చెందిన వేముల శేఖర్‌రెడ్డి, ముస్కుల రామచంద్రారెడ్డి, గంధం సతీష్, మంద వెంకటేశ్వర్లు, నన్నెపంగు అబ్బాస్, ముసంగి శ్రీను, షేక్ బాబు, నాగేశ్వరరావు, గోపు విజయ, శ్రీను, చిత్తలూరు సోమయ్య తదితరులు బిజెపికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# బీటలువారుతున్న బిఆర్ఎస్ పార్టీ, జోరు మీద ఉన్న కాంగ్రెస్



*నేరేడుగుమ్ము 05 ప్రభాతవార్త*

మండలంలోని పెద్దమునిగల్ గ్రామ ఉప సర్పంచ్ నకిరెకంటి రజినీకుమార్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి కాసురాశిపల్లి గోవింద్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అదేవిధంగా కాసురాజుపల్లి నుండి 100 కుటుంబాలు కాంగ్రెస్‌లోకి రావడం అదేవిధంగా ఇందిరావత్ తండా నుండి 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వైఎస్సార్ సిపి డివిజన్ నాయకుడు చిన్న నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు బిజెపి ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు అడేపు వెంకటయ్య బిజెపికి రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు గ్రామానికి చెందిన కార్యకర్తలు దాదాపు 50 కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేరేడుగుమ్ము మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులందరు తమ యొక్క సొంత గూటికి చేరుకుంటున్నారు. దీంతో మండలంలో ఉన్న 19 గ్రామపంచాయతీల గ్రామాలన్ని ఖాళీ అవుతున్నాయి. దీంతో నేరేడుగుమ్ము మండలంలో బాలునాయక్ గెలుపు నల్లేరు మీద నడకే అని ప్రజలు అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ముక్కుమల్ల వెంకటయ్య గౌడ్, పాపానాయక్, సోమని నాయక్, శరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సెంట్రల్ పోలీస్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



*కొండమల్లేపల్లి 05 ప్రభాతవార్త*

నల్గొండ ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలీస్‌స్టేషన్ల ఉన్న గుమ్మడవల్లి, గుడి తండా, చింతచెట్టు తండా, గాజీనగర్ గ్రామాలలో సిఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు పోలీస్ సిబ్బందితో సెంట్రల్ అర్మడ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందితో కలిసి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు వ్యవస్థలపై భరోసా కల్పించడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే రాజకీయ కక్షలతో అనవసరంగా ఇతరులపై దాడికి పాల్పడితే ఎంతటి వారిపైన కూడా కఠినంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని సోషల్ మీడియాలో కూడా రాజకీయ పార్టీలు నాయకులను కించపరిచే విధంగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేయరాదన్నారు. సాధారణ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున పౌరులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన గొట్టిముక్కల గ్రామ నాయకులు



*దేవరకొండ (రూరల్) 05 ప్రభాతవార్త*

దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ, బిజెపి, సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు 100 కుటుంబాలు దేవరకొండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్ నాయక్, రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి ముందు సంక్షేమం, అభివృద్ధి ఇంటి ముందు అభ్యర్థి ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బిఆర్ఎస్ మెనిఫెస్టో కారు గుర్తుకు ఓటేద్దాం. మన తెలంగాణలో సిఎం కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం అని అన్నారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఎరుకలి పుల్లయ్య, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, గణేష్, నరేష్, కొండల్, కిరణ్, రామచంద్రం, శ్రీను, సాయి, ముత్తయ్య, యాదయ్య, సత్యనారి, సత్తయ్య, తోట వెంకటేష్, పాపయ్య, నగేష్, రేగ్గాటే సాయి, కడారి మహేష్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టి.వి.ఎన్.రెడ్డి, రాష్ట్ర నాయకులు హన్మంతు, వెంకటేష్ గౌడ్, జడ్పిటిసి మరుపాకల అరుణ సురేష్ గౌడ్, ఎంపిటిసి బాధ్యనాయక్, మాజీ సర్పంచ్ యాదయ్య, గంగలి పర్వతాలు, మాజీ సర్పంచ్ శ్రీనయ్య, కేతావత్ హరిలాల్ నాయక్, కిషోర్‌రెడ్డి, వినోద్, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పవర్ తొలగించడంపై ఏలాంటి రాజకీయ జోక్యం లేదు

### -సర్పంచ్ మిర్యాల అనితజనార్ధన్

*తుంగతుర్తి, నవంబర్ 5 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కేశవాపురం గ్రామ ఉపసర్పంచ్ తూము లింగయ్య చెక్‌పవర్ తొలగింపు విషయంలో ఏలాంటి రాజకీయ జోక్యం లేదని, కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ మిర్యాల అనితజనార్ధన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తనతో పాటు ఉపసర్పంచ్ తూము లింగయ్యతో కలిసి చెక్‌పవర్ కొనసాగుతుండగా గత మూడు నెలల నుంచి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు, సర్పంచ్ చేసిన బిల్లులకు అటంకాలు కలిగిస్తూ ఉండటంతో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించి ఉప సర్పంచ్ లింగయ్య చెక్‌పవర్‌ను తొలగించినట్లు తెలిపారు. ఇవేవి తెలియకుండానే తమపై అసత్య అరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. బేషరతుగా వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## మాదిగల యుద్ధభేరి సభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ టిఎస్ శ్రేణులు

*తుంగతుర్తి, నవంబర్ 5 ప్రభాతవార్త:*



తుంగతుర్తి మండలంలోని ఎమ్మార్పీఎస్ టిఎస్ అధ్యక్షులు వంగాల వెంకన్న అధ్యక్షతన తుంగతుర్తి నుండి హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మాదిగల యుద్ధభేరి మహాసభకు ఉద్యమ శ్రేణులు కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా వంగాల వెంకన్న మాట్లాడుతూ దామాషా ప్రాతిపదికన మాదిగలకు రాజకీయ పార్టీలు 13శాతం సీట్ల కెటాయింపు చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ప్రభుత్వాలు ఎబిసిడి వర్గీకరణ తక్షణమే చేయకపోతే వారికి మాదిగల సత్తా ఏమిటో చూపించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమానికి గంట తరుణ్, పాల్వాయి మధు, బత్తుల సందీప్, కృష్ణ , వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.




## అవార్డు అందుకున్న రామచంద్రన్‌గౌడ్

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రామచంద్రన్‌గౌడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నో సేవలు అందించినందుకు గాను ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 ఎఫ్ ఇసామి గ్యాట్ అవార్డును హైదరాబాద్‌లో పిఐడి సునిల్‌కుమార్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. 2022-2023 సంవత్సరం పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నో స్వచ్ఛంద సేవలు అందించి అందరి మన్ననలు పొందిన జలగం రామచంద్రన్‌గౌడ్‌కు ఇంటర్నేషనల్ డిస్టిక్ అవార్డు దక్కింది. అవార్డు అందుకున్న రామచంద్రన్‌గౌడ్‌ను లయన్స్ క్లబ్ తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, అయిత శ్రీనివాస్, కృష్ణమచారి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గణేష్, లక్ష్మణ్, సోమేష్, సుందర్, కాకి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా రాజునాయక్

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలానికి చెందిన రాజునాయక్‌ను జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా నియమిస్తు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ రాజు పార్టీకి చేసిన సేవలను గుర్తించి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే కృషిని గుర్తించి పదవి ఇచ్చారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవి ఇచ్చినందుకు సహకరించిన నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని నిబద్ధతో పనిచేసి మంచి గుర్తింపు తీసుకోస్తానని తెలిపారు. రాజును పలువురు మండల నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జమిలాల్, మండల ఎస్టీ సెల్ ఛైర్మెన్, సర్పంచ్ ప్రేమ్‌ప్రసాద్, సర్పంచ్ రామోజీ, సుధాకర్ నాయక్, లింగయ్య, వెంకన్న నాయక్, యూత్ అధ్యక్షులు విజయ్‌నాయక్, బోజ్యానాయక్, టిక్యానాయక్ త్వదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*



అడ్డగూడూరు మండలం జాన కిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత నరేష్, యాదగిరి, గణేష్, శంకర్, సోమనర్సయ్య, దశరథ, దేవి ప్రసాద్, తిరుమలేష్, మహేష్ బాబు, వెంకటయ్య, వీరయ్య, నాగార్జున, సురేష్, రాజు, జితేందర్, రాకేష్, దినేష్, పరుశరాములు, నవీన్‌తో పాటు పలువురు నాయకులు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

...సొంత లాభం చూసుకున్నారేగానీ ఏ ఒక్క పని చేయలేదు

..ప్రజలపై ప్రేమలేదు, మాయమాటలతో గెలవాలని చూస్తున్నారు.

కాంగ్రెస్ బిజెపి,బిఎస్పీ,సిపిఐ పార్టీలనుండి బిఆర్ఎస్‌లో భారీగా చేరిక

.....బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్



*దేవరకొండ,5నవంబర్,ప్రభాతవార్త:*
రాష్ట్రాన్ని ఏండ్లకేండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదు, సొంత లాభం చూసుకున్నారేగానీ ఏ ఒక్క పని చేయలేదు. వాళ్లకు ప్రజలపై ప్రేమలేదు, మాయమాటలతో గెలవాలని చూస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బిఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ జాంబవ్‌తో పాటు 500ల కుటుంబాలు , మండలంలోని గిరజానగర్ తండాకు చెందిన బిజెపి ,కాంగ్రెస్ పార్టీలనుండి 50కుటుంబాలు,తెల్లఆవుల తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీనుండి 100కుటుంబాలు, కమలాపురం గ్రామంనుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిపితే కాంగ్రెస్ బిజెపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ జరగని అభివృద్ధి చేసి చూపించానని,తానేమి చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మకుండా అభివృద్ధి ని చూసి బిఆర్ఎస్‌కు ప్రజలు ఓటు వేయాలని కోరారు. అభివృద్ధి కావాలో అరాచకం కావాలో ప్రజలు తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ బిజెపి వారు రంగురంగుల మాటలు చెబుతారని వారి మాటలు నమ్మొద్దన్నారు. 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరి పెళ్లికైనా 10వేల ఆర్థిక సహాయం చేశారా అని విమర్శించారు. పెన్షన్లు,రైతుబంధు,రైతుభీమా, 24గంటల ఉచిత విద్యుత్, తదితర ఎన్నో పథకాలు అందజేశామని ఆయన పేర్కొన్నారు సిఎం కెసిఆర్‌ను ,పనిచేసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌పార్టీకి భారీషాక్

బిఆర్ఎస్‌లో చేరిన గద్రల్ తండా వాసులు

*డిండి, నవంబర్ 5, ప్రభాతవార్త*



డిండి మండలం గద్రల్‌తండాకు చెందిన కాంగ్రెస్‌పార్టీ నుంచి 50కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ తుం నాగార్జున్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

–నరేంద్ర ప్రసాద్

*చింతపల్లి ప్రభాతవార్త:*
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తూ బాలు నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్‌లు అన్నారు. ఆదివారం కుర్మేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ హాజరై, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, వివిధ పార్టీలా నుండి కాంగ్రెస్ పార్టీలోకి 50 మందిని పార్టీ కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బాణాం సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి హరినాయక్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచులు కురుమేటి బజారు గౌని జంగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ ఉప్పు శేఖర్ అప్ప, మాజీ ఉపసర్పంచ్ బుర్రి



వెంకటేష్, ఈరట్టి బ్రహ్మం, ఎండి.ఇబ్రహీం, అనంతుల రామకృష్ణ గౌడ్, కురుమేడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్మిట్ అభిలాష, ఉపాధ్యక్షులు గజ్జ అనిల్, ఎండి.ఖలీల్, చేపూరి వెంకటేష్, బుర్రి యాదయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి : అంగీరేకుల నాగభూషణం

*చింతపల్లి ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. చింతపల్లి మండలం నెల్వలపల్లి, తిరుమలాపురం గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి, వందమంది శనివారం నాగభూషణం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ సమక్షంలో పార్టీలో జాయిన్ అయ్యారు. అనంతరం వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి వెంకటయ్య, ఉపసర్పంచ్ పొలాగోని శారదా వినోద్ గౌడ్, మండల నాయకులు గజ్జల వెంకట్ రెడ్డి, నెల్వలపల్లి గ్రామ శాఖ బండ్ల నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసినవారిని ఆశీర్వదించండి

... బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భూతరాజు దశరథ

*చండూరు,5నవంబర్,ప్రభాతవార్త:*
అభివృద్ధి చేసినవారిని ఆశీర్వదించాలంటూ బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భూతరాజు దశరథ, కౌన్సిలర్ కోడి వెంకన్నల ఆధ్వర్యంలో ఆదివారం ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో గల 7వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ,కెసిఆర్ భరోసా తెలంగాణ భవితకు భరోసా అంటూ భారత రాష్ట్ర సమితి మేనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసరా పెన్షన్‌లు, కెసిఆర్‌బీమా, అన్నపూర్ణపథకం, ఆరోగ్య రక్ష తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్ తదితర పథకాల కరపత్రాలను ఓటర్లకు చూపుతూ పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మాయ మాటలు చెప్పేవారిని నమ్మి ఓటర్లు మోసపోవద్దని, అభివృద్ధి చేస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవ చేసే నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగించారు.. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ చిలుకూరు రాధిక శ్రీనివాస్, వార్డు అధ్యక్షుఏడు తాందారి రవి, ఆరవ వార్డు అధ్యక్షుడు పున్న సైదులు, యువత అధ్యక్షుడు మొగదాల వెంకన్న, చేనేత సహకార సంఘం చైర్మన్ జూలూరి శ్రీనివాసులు, పులిపాటి ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీని అదరించాలి : కంకణాల నివేదితరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 6:*



తెలంగాణ రాష్ట్రంలో మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పరిచిందని, అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరుచేసిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కంకణాల నివేదితరెడ్డి అన్నారు. అదివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల, హాలియా, ఇబ్రహీంపేటలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కరోన వ్యాక్సిన్ ద్వేరా ప్రజలను కాపాడిందని, హైవేల నిధులు ద్వేరా రోడ్లు బాగుపడ్డాయని, గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందని, వీటితో పాటు అనేక సంక్షేమ పథకాలను కొనసాగించిందని ప్రజలుచైత్యవంతంగా అలోచన చేసి బీజేపీని అదరించాలని కోరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఅర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలను కొనసాగిస్తున్నాయని నియోజకవర్గం వెనుకబడడానికి అరెండు పార్టీలే కారణమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, చలమల వెంకట్‌రెడ్డి, మెండే అనిల్‌కుమార్, చౌదరి, అకుల నరేస్, శంకర్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

*బీబీనగర్, నవంబర్ 5 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలో ఇటీవల ఆకారపు శ్రీనివాస్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకుని ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బొర్ర వెంకట్‌రెడ్డి పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి.మోయిన్ దృష్టికి తీసుకెళ్ళాగా వెంటనే స్పందించిన అతను సేవాదల్ ఆధ్వర్యంలో సమకూర్చిన నిత్యవసర సరుకులను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, తుమ్మల నరసింహారెడ్డి, ఎలుగల నరేందర్, బింగి చంద్రశేఖర్ యాదవ్ తదితరులున్నారు.

# పునరావాస గ్రామాలు జూబ్లిహిల్స్‌ను తలపిస్తున్నాయి

- 70 నుండి 75 సీట్లు గెలిచి డిసెంబర్‌లో అధికారంలోకి వస్తున్నాం
- ఆగిపోయిన అభివృద్ధిని ప్రారంభిద్దాం
- హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేల మెజార్టీ తో గెలవబోతున్నాం
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను నెరవేరుస్తాం
- నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**చింతలపాలెం నవంబర్ 5 ప్రభాతవార్త** పునరావాస గ్రామాలు జూబ్లిహిల్స్‌ను తలపిస్తున్నాయని ఈ ఘనత కా ంగ్రెస్ పార్టీదే అని టిపిసిసి మాజీ ప్రెసిడెంట్, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల సమీక్ష సమావేశం కార్యక్రమంలో ఎంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావాస గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని, ప్రస్తుత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని గుర్తు చేశారు. డిసెంబర్‌లో అధికారంలోకి రాబోతున్నాం..నియోజకవర్గంలో ఆగిపోయన అభివృద్ధిని ప్రారంభిద్దామని, రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణలో అధికారం మనదే అని హుందాగా తెలిపారు. రాష్ట్రంలో 70 నుండి 75 సీట్లు గెలిచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో గెలవబోతున్నామని తెలిపారు. ప్రస్తుత బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని నియోజకవర్గంలో ఎక్కడ చూసినా భూకబ్జాలు, బెదిరింపు రాజకీయాలు చేశారన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం స్కీంల పేరుతో స్కాంలు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని మాట్లాడారు. రైతుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన లిఫ్టులు మరుగున పడిపోయాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి గడప గడపకు ప్రచారం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు అన్నపురెడ్డి అప్పిరెడ్డి, నరాల కొండారెడ్డి, ఇంద్రారెడ్డి, పప్పుజాన్, నరసింహమూర్తి, చింతపల్లి సైదులు, దాదా బుడే, మౌలాలి, చొక్లానాయక్, మోహన్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి: కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలలో నామినేషన్‌ల ప్రక్రియలో నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అభ్యర్థుల తుది జాబితా ప్రకటనలో ఏలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులకు, సిబ్బందికి నామినేషన్‌లు పరిశీలన, ఉపసంహరణ, పోటీ చేస్తున్న అభ్యర్థుల తుదిజాబితా తయారీ, పోస్టల్ బ్యాలెట్ గురించి తగు సూచనలు చేశారు. ఇప్పటి వరకు అందిన నామినేషన పత్రాలను ఎన్నికల కమిషన్ నిబంధనల ననుసరించి జాగ్రత్తగా ఈనెల 13న స్క్రూటీని చేయాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనల మేరకు పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం పోటీలో నిలిచే తుది జాబితాను ఏలాంటి పొరపాట్లు లేకుండా తయారు చేయాలని దిశానిర్ధేశం చేశారు. అభ్యర్థులకు గర్తులు కెటాయింపులో గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలు ప్రకారం కెటాయించాలన్నారు. అభ్యర్థుల తుది జాబితా ఆధారంగానే బ్యాలెట్ పత్రాలు ముద్రణ జరుగుతుందని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న పిఓ, ఏపిఓ, ఓపిఓలకు ఈనెల 6,7తేదీలలో జరుగనున్న రెండవ విడత శిక్షణలో ఫారం 12ను అందజేసి పూర్తిగా అన్ని వివరాలతో నింపిన వాటిని సేకరించాలని అన్నారు. మూడవ విడత శిక్షణలో శిక్షణా కేంద్రంలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నకిరేకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్, రిటర్నింగ్ అధికారులు రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# లక్ష్యం కోసం ప్రాణాలైనా అర్పిస్తా.. కెసిఆర్‌ను ఓడిస్తా

- బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు ఒక్కటే
- అధిష్టానం ఆదేశిస్తే గజ్వేల్‌లో పోటీ చేస్తా
- లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగింది
- ఓడినా గెలిచినా మునుగోడు ప్రజల గుండెల్లోనే ఉంటా
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు నవంబర్ 5 ప్రభాతవార్త :** నా లక్ష్యంకోసం ప్రాణాలైనా అర్పిస్తా..కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కొద్దిరోజులుగా కాం గ్రెస్ పార్టీకి దూరంగా ఉన్నా కెసిఆర్ మాత్రం నిద్రపోనివ్వలేదన్నారు. అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తూ ప్రతిపక్షం లేకుండా చేస్తుంటే వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌ను గద్దె దించాలని ఆనాడే డిసైడ్ అయ్యాయన్నారు. చీము నెత్తురు ఉంది కాబట్టే ఎమె మ్మెల్యే పదవికి రాజీనామా చేసి కెసిఆర్ ప్రభుత్వంపై యుద్ధం చేశామన్నారు. ఒక ఎమ్మెల్యేగా నన్ను ఓడించడానికి కెసిఆర్ ప్రభుత్వ యంత్రాంగం 100 మంది ఎమ్మెల్యేలు మునుగోడులో గెలిచింది నిజం కాదా అన్నారు. మునుగోడు సమస్యల గురించి అసెంబ్లీలో కొట్లాడిన తప్పితే మునుగోడు గడ్డ ప్రజలు ఎక్కడ కూడా తలదించుకునేలా చేయలేదన్నారు. ఆనాడు ఎంపిగా నన్ను పార్లమెంట్‌కు పంపిస్తే తెలంగాణ గొంతు వినిపించి రాష్ట్రాన్ని తీసుకురావడం కోసం కష్టపడ్డాం, కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ కుటుంబం చేతిలో బందీ అయింది. అందుకే గద్దె దించేందుకు పోరాడుతున్నా అన్నారు. దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించేది మునుగోడు గడ్డే అన్నారు. రాజగోపాల్‌రెడ్డి అమ్ముడు పోతే మళ్లీ కాంగ్రెస్‌లోకి ఎందుకు వస్తానని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాది సొంతిల్లు అని రాజకీయ జన్మనిచ్చిందన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా నా సొంత డబ్బులతో పేద ప్రజలకు సహాయం చేశానన్నారు. రాజగోపాల్‌రెడ్డికి ప్రజా బలం ఉందని, లక్ష మంది ప్రాణమిచ్చే అభిమానులు ఉన్నారన్నారు. మూడు నెలలు నిద్రపట్టకుండా చేసిన మునుగోడు గడ్డ అంటే కెసిఆర్‌కు భయం అన్నారు. నా రాజీనామా అస్త్రాన్ని వదిలితే ప్రగతి భవన్ గోడలు బద్దలై గట్టుప్పల్ మండలం ఏర్పాటు, చండూరు రెవిన్యూ డివిజన్, చౌటుప్పల్ 100 పడకల ఆస్పత్రి, సోలిపురం బ్రిడ్జ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారన్నారు. ఆస్తులు అమ్ముకుంటున్న ..అవమానాలను భరిస్తున్నా నా కుటుంబం అంతా భాదపడింది. అయినా సరే తెలంగాణలో కెసిఆర్ నియంత పాలన అంతం చేస్తానన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలందరు నావాళ్లే, ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానన్నారు. గజ్వేల్‌లో పోటీ చేస్తానని ఏఐసిసికి చెప్పాను. గజ్వేల్ ప్రజలు నాకోసం ఎదురు చూస్తున్నారు. అధిష్టానం అదేశిస్తే గజ్వేల్‌లో పోటీ చేస్తాను. కెసిఆర్ రూ.లక్ష కోట్లు అప్పు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ కడితే కుంగిపోయిందన్నారు. నన్ను ఓడించడానికి బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు ఒక్కటయ్యాయన్నారు. ఈ ఎన్నికల్లో అర్జునుని పాత్ర పోషిస్తానని, రాష్ట్రంలో 90 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారం చేపడతామన్నారు.

### పిసిసి ప్రధాన కార్యదర్శి పున్నా కైలాష్..

మునుగోడు గడ్డపైన మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురేస్తామన్నారు. ఎన్నికల పోటీ నుండి నేను వైదొలుగుతున్నాని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కాపాడాల్సిన బాధ్యత రాజగోపాల్‌రెడ్డిదే అన్నారు. కాంగ్రెస్ విజయంలో మావంతు పూర్తి బాధ్యత నిర్వర్తిస్తాం అన్నారు. యుద్ధం ఇటు వైపునుంచే విజయం కూడా ఇటువైపు నుంచే అని రాజగోపాల్‌రెడ్డి, మేము వేరు కాదని, అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామన్నారు.

### ఏఐసిసి సభ్యురాలు స్రవంతిరెడ్డి..

కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలకు సముచితస్థానం కల్పిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సోనియాగాంధీతో కొట్లాడి తెచ్చుకున్నాం. నేడు కెసిఆర్ కుటుంబంలో బందీ అయింది. మునుగోడు గడ్డ నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందన్నారు. మునుగోడులో 24 రోజుల్లో శరవేగంగా మార్పులు జరుగుతాయన్నారు. మన జెండా మన ఎజెండా కాంగ్రెస్ పార్టీ గెలుపేనన్నారు.

### ఏఐసిసి మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ నెర్లకంటి ..

కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఐక్యతతోఉండి పని చేస్తేనే విజయం సాధిస్తాం. కాం గ్రెస్ అధికారంలోఉంటేనే అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు. రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సోనియా గాందీకి, రాహుల్ గాంధీకి, కార్కేకి బహుమానం అందించాలి. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు, మేకల ప్రదీప్‌రెడ్డి, వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, మన్నె నర్సింహారెడ్డి, పోలగోని సత్యం, విష్ణువర్ధన్‌రెడ్డి, చెన్నారెడ్డి, అంజయ్యగౌడ్, యాదయ్యగౌడ్, లింగయ్యయాదవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

